తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
గురువారం
05 జూన్ 2025
పేజీలు : 8



జూన్ 10 వరకు రెసిడెన్షియల్ పాఠశాలలు విద్యార్థుల కోసం

# సన్నద్ధం చేయాలి

ఆసుపత్రి వచ్చే రోగులతో మన ప్రవర్తన మర్యాదగా ఉండాలి







- ✧ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్వహణ పై రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్
- ✧ ఆసుపత్రి నందు పారిశుధ్య పనులు మరింత మెరుగ్గా నిర్వహించాలి
- ✧ మంథని ఆసుపత్రి పని తీరు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి,జూన్ 04(జనంసాక్షి) :** జూన్ 10 వరకు రెసిడెన్షియల్ పాఠశాలలు విద్యార్థుల కోసం సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రెసిడెన్షియల్ పాఠశాలల, కేజీబీవి ల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జూన్ 10 తర్వాత రెసిడెన్షియల్ పాఠశాలలకు పిల్లలు వస్తారని, అప్పటి వరకు హాస్టల్స్ విద్యా సంస్థల వద్ద పారిశుధ్య పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వర్షా కాలం లో హాస్టల్స్ వద్ద నీటి నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. హాస్టల్స్ విద్యా సంస్థల్లో రెగ్యులర్ గా అన్ని రూమ్ లలో ఫాగ్గింగ్ జరిగేలా స్థానిక పంచాయతీ కార్యదర్శులు, అధికారులతో సమయం చేసుకుని పని చేయాలని కలెక్టర్ తెలిపారు. హాస్టల్స్ పరిసరాలు పిచ్చి మొక్కలు పూర్తి స్థాయిలో తొలగించాలని , పాములు, తేలు రాకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. హాస్టల్స్ బౌండరీ వాల్ వరకు పారిశుధ్య పనులు చేయాలని అన్నారు. సెప్టిక్ ట్యాంక్ శుభ్రం చేయాలని అన్నారు . హాస్టల్ కిటికిల మెష్ పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని, గోడలకు ఎక్కడైనా వాటర్ లీక్ అవుతుందో పరిశీలించాలని అన్నారు. హాస్టల్స్ సంప్ ట్యాంక్ శుభ్రం చేయాలని అన్నారు. పాఠశాలలో ఉన్న ఆర్వో ప్లాంట్, ఫీల్టర్ లేదా మిషన్ భగీరథ నీరు నాణ్యతతో వస్తుందో లేదో పరిశీలించాలని అన్నారు.

మిగతా9లో



## హైదరాబాద్ మంచినీటి సరఫరా కలుషితం కావడం లేదు..

- ❍ అదనపు కలెక్టర్ డి.వేణు..
- ❍ కబ్జాకు గురైన 70 ఎకరాలు రికవరీకి చర్యలు..
- ❍ అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన చేపలచెరువు నిర్మూలిస్తాం..
- ❍ మోటార్లకు విద్యుత్ సరఫరా నిలిపి వేయాలని ఎన్పీడీసీఎల్‌కు ఆదేశం..
- ❍ ఎల్లంపల్లి ప్రాజెక్టును క్షేత్రస్థాయిలో పరిశీలించిన అదనపు కలెక్టర్..

వార్తా 9 లో

## పండుగలను సంతోషంగా జరుపుకోవాలి..

పీస్ మీటింగ్‌లో పెద్దపల్లి డీసీపీ కరుణాకర్..




**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు రాబోయే బక్రీద్ సందర్భంగా గోదావరిఖని ఏసీపీ పర్యవేక్షణలో గోదావరిఖని 1టౌన్ పోలీస్ స్టేషన్‌లో గోదావరిఖని వన్‌టౌన్, 2 టౌన్, రామగుండం సర్కిల్ పరిధిలోని ముస్లిం, హిందూ, క్రిస్టియన్ మతపెద్దలతో శాంతి సమావేశం (పీస్ కమిటీ) ఏర్పాటు చేశారు.

మిగతా9లో

## ఎన్టీపీసీ-రామగుండంలో ముగిసిన బాలికా సాధికారత మిషన్-2025..




**గోదావరిఖని, జనంసాక్షి :** ఎన్టీపీసీ-రామగుండం సమీప గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల నుంచి యువతులను ప్రేరేపించడానికి..ఉద్ధరించడానికి రూపొందించిన రెసిడెన్షియల్ వర్క్‌షాప్ బాలికా సాధికారత మిషన్ (జెమ్)-2025 విజయవంతంగా ముగిసిందని

మిగతా 9లో

## పేదవారి ఆత్మగౌరవనికి ప్రతీక ఇందిరమ్మ ఇల్లు



**కథలాపూర్, జూన్ 4,(జనంసాక్షి):** కథలపూర్ మండల పరిధిలో 306 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వులు,56 మంది లబ్ధిదారులకు 21 లక్షల 21 వేల విలువగల ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులు పంపిణీ చేసిన విప్‌పేదవారి ఆత్మగౌరవ ప్రతీక సొంత ఇల్లు అని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. కథలపూర్ మండల కేంద్రంలో ఎస్ ఆర్ ఆర్ గార్డెన్స్ లో రెండో విడత క్రింద 306 ఇందిరమ్మ

మిగతా 2లో

- ❍వచ్చే దీపావళి, దసరా మి స్వంత ఇంట్లో జరుపుకోవాలి
- ❍గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఒక్క పథకాన్ని కూడా తీసివేయకుండ
- ❍వాటిని అమలు చేస్తూనే మరిన్ని పథకాలను అమలు చేస్తున్నాం
- ❍శరవేగంగా కలికోట సూరమ్మ రిజర్వాయర్ పనులు
- ❍ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

# పేదవారి ఆత్మగౌరవనికి ప్రతీక ఇందిరమ్మ ఇల్లు

ఇండ్ల మంజూరి ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. తాము ఇచ్చిన హామీ మేరకు ఇంటి స్థలం, భూమి పత్రాలు ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశామని తెలిపారు. నియోజకవర్గం లో మొత్తం 3500 ఇందిరమ్మ ఇండ్లకు మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. నిర్ణీత సమయం, ప్రభుత్వం సూచించిన కొలతల ప్రకారం ఇల్లు నిర్మించుకొని సహాయం పొందాలని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేసే సమయంలో ఏదో ఒక సారి మీ ఇంటికి వస్తానని వచ్చి మీ తోబుట్టు వలె మీకు చీర సారే పెడతానని ఒక తోబుట్టు వలె అండగా ఉంటానని పేర్కొన్నారు. గత పది సంవత్సరాలుగా పేద ప్రజలకు ఎంతో ఎదురు చూసినా స్వంత ఇంటి కల నేడూ నెరవేరబోతుదన్నారు. అనాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం మీకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. మొదటి విడతలో పోసానిపేట గ్రామంలో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి 117 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందనీ వాటి నిర్మాణం శరవేగంగా అవుతున్నాయని తెలిపారు. గతంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా కథలపూర్ మండల కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ లు ఇస్తామని హామీ ఇచ్చి ఎన్నికల్లో నన్ను ఒడగొట్టి ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా ఇవ్వకుండా ప్రజాలను మోసం చేశారనీ కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పుడు ఇల్లు రాని వారు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దు మరో విడుతలలో తప్పకుండా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని తెలిపారు.

**4 దశల్లో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయం**

ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని, 400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగుల లోపు ఇంటి నిర్మాణం చేసుకోవాలని స్పష్టం చేశారు. 4 దశలో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయం అందుతుందని వెల్లడించారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయల, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తరువాత 2 లక్షల రూపాయలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని విప్ తెలిపారు. రాష్ట్రాన్ని గత ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధిలో తీసుకెళ్తున్నారు. గత ప్రభుత్వం పెట్టిన ఒక్క పథకాన్ని కూడా రద్దు చేయకుండా వాటిని కొనసాగిస్తూ నూతన పథకాలను అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట మేరకు మహిళ తల్లులకు ఉచిత బస్సు ప్రయాణం, 500 కు సిలిండర్, 10 లక్షల అరోగ్య శ్రీ, నూతన రేషన్ కార్డులు, సన్నం బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రైతలకు ఏక కాలంలో 2 లక్షల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. దేశంలోని అసమానతలు తొలగించి కుల మత భేదం లేకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం దేశానికి ఒక రోల్ మోడల్ గా కుల గణన చేసి నిలిచిందన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన మాట ప్రకారం బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం జరుగుతుందన్నారు. ఎన్నో ఏళు ్లగా ఎదురుచూస్తున్న ఎస్సీ వర్గీకరణ చేయడం జరుగుతుందన్నారు.

కవిత మై డియర్ డాడీ అని కేసీఆర్ కు కొన్ని ప్రశ్నలు సందిస్తూ లేక రాయడంతో బీజేపీ, బిఆర్ఎస్ మధ్య ఉన్న అనైతిక సంబంధం బయట పడిందన్నారు. దేశంలో తెలంగాణ రాష్ట్రంలో తప్ప ఎక్కడ కూడా ఇంటి నిర్మాణం కోసం 5 లక్షలు నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.

గత ప్రభుత్వ హయాంలో పడవు పడ్డా కలికోట సూరమ్మ చెరువు రిజర్వాయర్ ను మీ బిడ్డాగా అనాడు అనేక ఆందోళనలు చేసిన వాడిగా నేడు సూరమ్మ చెరువు రిజర్వాయర్ పనులు శరవేగంగా పూర్తి చేస్తున్నామని తెలిపారు.. వానాకాలం నాటికి కలికోట సూరమ్మ చెరువు రిజర్వాయర్ లో నీటిని నిలుపుకోవడం జరుగుతుందన్నారు.. రాళ్ళ వాగు ప్రాజెక్టు పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.. బొమ్మేనా చేరవు కాలువలో క్రాస్ రెగ్యులేటర్ ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందన్నారు. కథలపూర్ మండలాన్ని అన్నీ రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని పేర్కొన్నారు.

**నిర్మాణాలకు ఇసుక ఉచితం**

ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో పూర్తి సహకారం ప్రభుత్వం నుంచి అందిస్తామని, నిర్మాణానికి అవసరమైన ఇసుక రాష్ట్ర ప్రభుత్వం ఇసుక ఉచితంగా ఇస్తుందని వెల్లడించారు. ఇటి కార్యక్రమంలో మండలంలోని పలు హోదాలో ఉన్న కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది.



## కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు 500 బోనస్ ఇవ్వాలని ఎమ్మార్వో కి వినతిపత్రం

**కథలాపూర్, జూన్ 4,(జనంసాక్షి)**

కథలాపూర్ మండలంలోని బుధవారం రోజున భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు క్వింటాల్ కి 500 రూపాయల బోనస్ ఇస్తా అని ప్రకటించి ఇప్పటివరకు ఎలాంటి బోనస్ ఇవ్వనందున వెంటనే రైతుల ఖాతాలో బోనస్ వేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు మండల అధ్యక్షులు మల్యాల మారుతి ఆధ్వర్యంలో ఎమ్మార్వో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాచమడుగు వెంకటేశ్వర్రావు, పిడుగు ఆనంద్ రెడ్డి, గాందారి శ్రీనివాస్, కంటే రాజం, కథలాపూర్ మహేష్, కాసోజీ ప్రతాప్, గడ్డం జీవన్ రెడ్డి, తెడ్డు మహేష్, కోరుట్ల రాజేష్, అన్నం మహేష్, గంగమల్లయ్య, శాంతారం పాల్గొన్నారు.

## బిసి,ఎస్సి,ఎస్టీల త్యాగాలు - అగ్రకులాల భోగాలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 4 (జనంసాక్షి)**



తెలంగాణ సాధన కోసం బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలు 1200 మంది ప్రాణ త్యాగం చేస్తె వచ్చిన తెలంగాణలో భోగాలు మాత్రం అగ్రకుల రెడ్డి, రావులు అనుభవిస్తున్నారని ధర్మసమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ బోలేశ్వర్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అమరవీరుల స్థూపాలకు తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ అమరవీరుల స్థూపం అని రాసి పెట్టాలని బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్రకన్వీనర్ డాక్టర్ విశారదన్ మహరాజ్ ఆదేశానుసారం కామారెడ్డిలో అమరవీరుల స్థూపానికి బీసీ, ఎస్సీ, ఎస్టీ అమరవీరుల స్థూపం అని పెయింట్ తో రాసారు. రాబోయే రోజుల్లో బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలు రాజ్యాధికారంలోకి రావాలని ఈ ప్రజలు రాజ్యాధికారంలోకి వచ్చినప్పుడే ఈ 1200 మంది అమరవీరులకు అసలైన నివాళి అర్పించినట్టని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు లక్ష్మణ్ , ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు రాజు, రాజశేఖర్, శివరామకృష్ణ, రామచంద్రం, పాల్గొన్నారు.



## అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

**పెద్దపల్లి,జూన్ 04(జనంసాక్షి) :**

ఏడాదిలోనే పెద్దపల్లి ఎంపీగా గడ్డం వంశీకృష్ణ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేయడంలో తనదైన శైలి ప్రదర్శించారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఎంపీ పని తీరును పలువురు ప్రశంసిస్తున్నారు. పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు వునుకొండ శ్రీధర్ పటేల్ ఆధ్వర్యంలో వంశీకృష్ణ ఎంపీగా గెలిచి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా కేకులు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గత ఎంపీలకు భిన్నంగా గడ్డం వంశీకృష్ణ ఎంపీగా గెలిచిన వెంటనే ప్రజలతో సన్నిహితంగా ఉంటూ అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటున్నాడని అన్నారు. కరోనా టైంలో నిలిచిపోయిన ఎక్స్ప్రెస్, ప్యాసింజర్ రైళ్లను మంచిర్యాల, పెద్దపల్లి, రామగుండం, ఓదెల స్టేషన్లలో నిలిచేలా కృషి చేశారని, జాతీయ రహదారుల పనుల వేగవంతం కోసం ఎప్పటికప్పుడు అధికారులతో మాట్లాడుతున్నాతన్నారు. సింగరేణి కార్మికుల, ఎన్ టి పి సి కార్మికుల సమస్యలపై పార్లమెంటులో మాట్లాడారని గుర్తు చేశారు. సింగరేణి రిటైర్డ్ కార్మికుల పింఛన్ పదివేలకు పెంచేలా సింగరేణి యాజమాన్యంపై ఒత్తిడి తెస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉనుకొండ శ్రీధర్ పటేల్, సయ్యద్ సజ్జద్, భూమయ్య, శ్రీనివాస్, రాజేశం, ఫయాజ్, రవి, రాజేష్, నాగరాజ్, దేవేందర్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## గాంధారిలో డాక్టర్లపై కేసులు నమోదు

### ఆర్ఎంపి పి.ఎం.పి డాక్టర్లపై కేసులు



**గాంధారి, జూన్ 04 (జనంసాక్షి)**



మండల కేంద్రంలో గల వివిధ ఆసుపత్రులలో కొంతమంది ఆర్ఎంపి/ పి.ఎం.పి డాక్టర్లు కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయకుండా అర్హతకు మించి ఇంజక్షన్లు, టాబ్లెట్స్ ఇస్తున్నారని అంతే కాకుండా వారి ఆసుపత్రులలో సెలైన్ పెట్టడం పడకల ను ఏర్పాటు చేయడం జరిగిందని, తెలంగాణ మెడికల్ కౌన్సిల్ తనిఖీ చేసి వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గాంధారి మండల కేంద్రంలో గల ప్రస్తుతం నలుగురు డాక్టర్లులు అను ఆర్ఎంపీ, పిఎంపీ, డాక్టర్ల పైన కేసులు నమోదు చేయునది. బుధవారం మెడికల్ కౌన్సిల్ రాకేష్, వారితోపాటు అట్టి ఆసుపత్రుళ్ళని పరిశీలించటం జరిగింది. ఎస్ ఐ ఆంజనేయులు డాక్టర్లపై కేసు నమోదు చేసినట్టు పేర్కొన్నారు.

## వాహనాలకు అన్ని రకాల పత్రాలు ఉండాలి

**నిజామాబాద్ జిల్లా బ్యూరో జూన్ 04 (జనంసాక్షి) :**


వాహనదారులు అన్ని రకాల పత్రాలను కలిగి ఉండాలని ఎంవీఐ కిరణ్ కుమార్ అన్నారు. నిజామాబాద్ బైపాస్ రోడ్డులోని ఖానాపూర్ చౌరస్తాలో ఆర్టీఏ అధికారులు వాహనాల తనిఖీలు చేపట్టారు. బుధవారం మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో భారీ వాహనాలు డీసీఎం, లారీలకు సంబంధించి పత్రాలను పరిశీలించారు. వాహనానికి సంబంధించి సరైన డాక్యుమెంట్స్ లేని, ఫిట్ నెస్ లేని వాహనాలకు జరిమానాలు విధించినట్లు ఎంవీఐ కిరణ్ కుమార్ తెలిపారు.



# పేదింటి కలలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం

- అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం
- హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్
- ఒడితల ప్రణవ్ బాబు

**వీణవంక జూన్ 4 (జనంసాక్షి):** వీణవంక రాష్ట్ర ప్రభుత్వం పేదోడి సొంతింటి కలలను నెర వేరిచేందుకు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తోందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ బాబు పేర్కొన్నారు.బుధవారం వీణవంక మండలంలోని చల్లూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ముగ్గు పోసి కొబ్బరికాయ కొట్టి 45 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ధృవీకరణ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ప్రణవ్ బాబు మాట్లాడుతూ ఉండడానికి ఇల్ల లేని ఎప్పుడు అని 10 పది సంవత్సరాలుగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎదురుచూస్తున్న పేదల కల నిజమైన వేళ పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.సబ్బండ వర్గాల ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.అనంతరం తెలంగాణ



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కు,రాష్ట్ర మంత్రివర్గానికి హుజురా బాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ బాబు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎక్కేటి రఘుపాల్ రెడ్డి,మండల సీనియర్ నాయకుడు ఎండి సాహెబ్ హుస్సేన్,డైరెక్టర్లు ఎండి రషీద్,శ్రీపతి రెడ్డి,సునీల్,నాయకులు సోహెల్, ఎజాజ్ పాషా,ఎలా మధు సూదన్, చదువు జైపాల్ రెడ్డి,మధుకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సాగు నీటిని ఆదా చేయండి - భావి తరాలకు అందించండి

- రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు
- జిల్లా ఏరువాక కేంద్రం, కోఆర్డినేటర్ డా. కె. మదన్ మోహన్ రెడ్డి

**కథలాపూర్, జూన్ 4(జనంసాక్షి):** కథలాపూర్ మండలంలోని రైతులకు మేలైన సాగు పద్ధతులపై అవగాహన కల్పించడంతో పాటు, వానాకాలం సాగుకు రైతులను సమాయత్తం చేసేందుకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో గల జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ, కథలాపూర్ వారితో కలిసి రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల అనే వినూత్న కార్యక్రమాన్ని ఈ రోజు కథలాపూర్ మండలములో గల రైతువేదిక నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఏరువాక కేంద్రం, కోఆర్డినేటర్ డా. కె. మదన్ మోహన్ రెడ్డి ఈ రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నారని, అందులో భాగంగా రైతులను వచ్చే వానకాలం సాగుకు సమాయత్తం చేసే అంశాలపై చర్చించడం జరుగుతుందని తెలిపారు. అలాగే రైతులందరూ సాగు నీటిని ఆదా చేయాలని తద్వారా భావి తరాలకు మనం నీటిని అందించే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా వరిలో ఆరు తడి పద్ధతిని పాటిస్తూ, వివిధ పంటలలో సూక్ష్మ నీటి పారుదల పద్ధతులు మరియు సమగ్ర నీటి యాజమాన్య పద్ధతులను పాటిస్తూ అధిక దిగుబడులు పొందాలని కోరారు. అలాగే ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ శాస్త్రవేత్తలు ఈ రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో ముఖ్యంగా ఆరు సూత్రాలైన తక్కువ యూరియా వాడండి సాగు ఖర్చుని తగ్గించండి, అవసరం మేరకు



రసాయనాలను వినియోగించండి-నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడండి, రశీదులను భద్రపరచండి-కష్టకాలంలో నష్ట పరిహారాన్ని పొందండి, సాగు నీటిని ఆదా చేయండిబిభావి తరాలకు అందించండి, పంట మార్పిడి పాటించండి-సుస్థిర ఆదాయాన్ని పొందండి, చెట్లను పెంచండిబి పర్యావరణాన్ని కాపాడండి అనే అంశాలను రైతులకు వివరంగా తెలిపారు. తదుపరి రైతులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానాలు తెలియజేశారు. అలాగే మండల వ్యవసాయ అధికారిని శ్రీమతి. యోగిత ఫార్మర్ రిజిస్ట్రీ యొక్క ముఖ్య ఉద్దేశాన్ని తెలుపుతూ, రైతులతో రిజిస్ట్రేషన్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ కోఆర్డినేటర్ డా. కె. మదన్ మోహన్ రెడ్డి మరియు శాస్త్రవేత్త డా. ఏం. రాజేంద్ర ప్రసాద్ మరియు మండల వ్యవసాయ అధికారి శ్రీమతి. యోగిత మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీమతి. సంధ్య, శ్రీమతి. సుష్మ శ్రీ, మౌనిక, శేఖర్, . హరీష్ , ఉత్తమ రైతులు పాల్గొన్నారు.

## కుట్టు మిషన్ల పంపిణీ




**గంభీరావుపేట జూన్ 4 (జనంసాక్షి):** గంభీరావుపేట్ జిల్లాలోని బుధవారం రోజు న్యాక్ సంస్థ, ద్వారా ఉచిత కుట్టుమిషన్లు పంపిణీ కార్యక్రమంలో న్యాక్ ట్రైనర్ కే సంతోషి ,వారి చేతిల మీదుగా లబ్ధిదారులకు ఈరోజు జిల్లాలో కుట్టు మిషన్లు పంపిణీ చేశారు ,ఈ కార్యక్రమంలో న్యాక్ అధికారులు , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండి హమీద్ అలాగే , గంభరావుపేట మండల మాజీ సర్పంచ్ అక్క పెల్లి బాలయ్య , , కాంగ్రెస్ పార్టీ నాయకులు బిసి నాయకులుపర్శ హనుమాన్లుఅన్న గారు చందు గౌడ్ యువ నాయకులు దేశెట్టి రాజశేఖర్ పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**గంభీరావుపేట జూన్ 4 (జనంసాక్షి):** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని షాదీ ముబారక్ ఫంక్షన్ హాల్లో, గంభీరావుపేట మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన 40 మంది లబ్ధిదారులకు 11 లక్షల 65000 రూపాయల, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ, కార్యక్రమం నిర్వహించడం జరిగింది గంభీరావుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు పర్శ హన్మాన్లు, జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మరిశెట్టి తిరుపతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను పరామర్శించిన ఎంపీ



**పిట్లం,జూన్04,(జనంసాక్షి):** జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతరావ్‌కు ఫుడ్ పాయిజన్ అయి ఆసుపత్రిలో చేరడంతో విషయం తెలుసుకున్న జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ శెట్కార్ బుధవారం ఆసుపత్రికి వెళ్ళి పరామర్శించారు.అనంతరం వివరాలను అడిగి తెలుసుకొని, త్వరగాఆరోగ్యవంతంగా బయటకు రావాలని ఆకాంక్షించారు.

## ఇందిరమ్మ ఇండ్ల పనులు వేగంగా పూర్తి చేయాలి



**పిట్లం,జూన్04,(జనంసాక్షి):** మండల కేంద్రంలో బుధవారం బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి ఆకస్మికంగా పర్యటించి, ఇందిరమ్మ ఇంటి నిర్మా ణాలకు సంబంధించిన మార్కింగ్ పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం గుర్తించిన స్థలాల్లో జరుగు తున్న మార్కింగ్ పనులను సబ్ కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. పనులు నిబంధనల ప్రకారం జరుగుతున్నాయో లేదో అని ఆరాతీశారు. లబ్ధిదారులకు కేటాయించిన స్థలాలను సరిగ్గా గుర్తించి, త్వరితగతిన ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

### లంచం డిమాండ్ చేసిన మత్తుమందు

# డాక్టర్ మోహన్ రావు సస్పెండ్

- ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**మంథని, జూన్ 4 (జనంసాక్షి) :** ట్యూబోక్టమి పేషెంట్ వద్ద లంచం డబ్బులు డిమాండ్ చేసిన మత్తుమందు డాక్టర్ మోహన్ రావు ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. మంథని సామాజిక ఆసుపత్రి లో మత్తు మందు ప్రత్యేక వైద్యునిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ మోహన్ రావు రచ్చపల్లి గ్రామానికి చెందిన పేషంట్ కొడాలి భాగ్య నుంచి ట్యూబోక్టమి నిర్వహించేందుకు 5,000 రూపాయలు లంచం డిమాండ్ చేస్తూ దొరికిపోయారని, ఆ డాక్టర్ పై పలు ఫిర్యాదులు ఇప్పటికే నమోదైన నేపథ్యంలో సదరు మత్తుమందు డాక్టర్ ను సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## యోగిమర్యాదరామన్న విగ్రహ ప్రతిష్ట వేడుకలు



**ముస్తాబాద్ జూన్ 4 (జనంసాక్షి):** ముస్తాబాద్ పట్టణ కేంద్రంలో ముస్తాబాద్ మండల కేంద్రంలో ఇటీవల నూనతంగా నిర్మించిన యోగి మర్యాదరామన్న ఆలయంలో విగ్రహ ప్రతిష్ట వేడుకలు మూడురోజుల పాటు కన్నుల పండువగగా సాగునున్నాయి. మొదటి రోజు బుధవారం నంది ధ్వజారోహనం, దేవాలయ ప్రవేశం, అఖండ దీపారాధన, గణపతి పూజ, పుణ్యాహవచనం, మూలమంత్రజపం, అగ్నిస్థాపన, జలవాసం, మంత్ర పుష్పం వంటి కార్యక్రమాలను భక్తి శ్రద్ధల మధ్య నిర్వహించారు. అనంతరం తీర్థప్రా సాదాలు వితరణ చేశారు. మూడు రోజుల పాటు జరిగే మహదైవ కార్యక్రమానికి పెద్దఎత్తున తరలిరావాలని మాదిగ కులసంఘం సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల వెంకటయ్య చుంచు మల్లయ్య దుబ్బాక బిక్షపతి, చుంచు బాబు, మొక్క నరసయ్య, కొల్లూరు శంకర్, గుండెలు వెంకటయ్య, చుంచు దేవరాజు, శీలం బాబు శంకర్, కొత్త మాదిగినరసయ్య, కట్కూర్ రాజయ్య, మాడు ఎల్లయ్య నల్ల నరసయ్య వేద పండితులు జంగా త్రినేత్రం సంగం శంకర్, వేద పండితులు తదితరులు కలరు.

### రహదారి వెడల్పులో ఇండ్లు

## కోల్పోతున్న నిర్వాసితుల సమావేశం



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూన్ 4 (జనంసాక్షి):** వేములవాడలో మూల వాగు నుండి రాజన్న ఆలయం వరకు రహదారి వెడల్పులో భాగంగా ఇండ్లు కోల్పోతున్న నిర్వాసితులు బుధవారం సమావేశం నిర్వహించుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కూర అమర్ విమలక్క హాజరయ్యారు. ఈ సందర్భంగా కూర అమర్ మాట్లాడుతూ రహదారి విస్తరణలో ఇల్లు కోల్పోతున్న యజమానులతో ప్రజాభిప్రాయ సేకరణ జరపాలని ఇందుకోసం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు.ప్రభుత్వం 2013 భూ సేకరణ చట్టం ప్రకారం అధికా రులు నిర్వాసితుతో విడివిడిగా చర్చలు జరుపుతున్నారన్నారు.నిర్వాసి తులు ఇల్లు ఖాళీ చేయాలని అధికారులు నోటీసులు ఇచ్చి బలవంతం చేయడం సరికాదన్నారు. నిర్వాసితులకు ఇచ్చిన నోటీసును అధికారులు భేషరతుగా వెనక్కి తీసుకోవాలన్నారు.నిర్వాసితులు,అధికారులు ప్రజాప్రతినిధులతో చర్చలు జరగాలన్నారు.రహదారి యొక్క అవసరం ఎంత ఉంది, ఎంతమ ంది నష్టపోతున్నారో చర్చిస్తామన్నారు. అధికారులు నిర్వాసితులను భయ పెట్టడం వారిని చీల్చడం సహేతుకం కాదన్నారు.నిర్వాసితులు వందల సంవత్సరాలుగా స్థానికులతో, దేవస్థానంతో ఆత్మీయతను పెనవేసుకొని ఉన్నారన్నారు.నిర్వాసితులను సంతృప్తి పరిచే విధంగా పరిహారం చెల్లించాలన్నారు.ఈ సమావేశంలో సీనియర్ న్యాయవాది నిర్వాసితులు పాల్గొన్నారు.

## యోగ సాధనతో సంపూర్ణ ఆరోగ్యం



**పిట్లం,జూన్04,(జనంసాక్షి):** యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుం దని మండల ఆర్య సమాజ కమిటి అధ్యక్షుడు పడిగేల విజయ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో గల ఆర్య సమాజ కమిటిలో ప్రతిరోజు ఉదయం 6గంటల నుండి యోగా తరగతులు నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్య సమాజ కమిటి సభ్యులు చిట్యాల శ్రీనివాస్,సన్నపులదత్తు, చిలువేర శ్రీనివాస్,లోక సంతోష్, డాక్టర్ పండరి,రవి, కిష్టారెడ్డి, అంజిరెడ్డి, అంజయ్య పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారం కొరకే భూ భారతి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 4 (జనంసాక్షి):** భూ సమస్యలను పరిష్కరించడం కొరకు భూభారతి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు కామారెడ్డి నాయక్ తహసిల్దార్ ఎ రవి తెలిపారు. కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు టేక్రియాల్ గ్రామంలో బుదవారం భూ భారతి కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజల నుండి వివిద రకాల దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. పట్టా భూములలో పేర్లు తప్పులుగా వచ్చిన, కొన్న భూములు పట్టా పాస్ పుస్తకంలో నమోదు కాకున్నా, పౌతి,సాదా బైనామా, ఇతర భూ సమస్యలు ఇలాంటివి ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే సరి చేసి ధరణి పోర్టల్ లో నమోదు చేసి ఇస్తామని అంతేకాకుండా కొత్త పట్టా పాస్ పుస్తకం పొందిన వారి పాస్ పుస్తకంలో నమోదు చేసి ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం నుండి 20వ వరకు రోజుకు ఒక గ్రామంలో నిర్వహిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని భూ సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆర్ఐ నరసింహారెడ్డి, జూనియర్ అసిస్టెంట్ మహేష్, భాస్కర్, ఆపరేటర్ రఘువీర్, జ్యోతి, వార్డ్ మాజీ కౌన్సిలర్ జాజవ్ శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**చొప్పదండి, జూన్ 4 (జనంసాక్షి):** నూతన భూభారతి చట్టం 2025 రెవెన్యూ గ్రామసభలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ నవీన్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని కొలిమికుంట గ్రామములో నిర్వహించిన సమావేశంలో తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 20 వరకు మండలంలోని అన్ని రెవెన్యూ గ్రామాలలో సదస్సు నిర్వహించి భూ సమస్యలు ఉన్న రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహశీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ త్రిపాల్ సింగ్, G. మోహన్ రెడ్డి కొలిమికుంట మాజీ సర్పంచ్ తాళ్ళపల్లి శ్రీనివాస్ మాజీ MPTC కోటేష్ , వార్డు సభ్యులు, గ్రామ రైతులు,ప్రజలు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించేలా కృషి చేయాలి

- ఆర్జీ రీజియన్ సేఫ్టి జీఎం మధుసూధన్

**యైటింక్లయిన్ కాలనీ జూన్ 04 (జనంసాక్షి) :** సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియాలోని ఉద్యోగులు రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించేలా కృషి చేయాలని అధికారులకు ఆర్జీ రీజియన్ సేఫ్టి జీఎం సుంకర మధుసూధన్ సూచించారు. బుధవారం ఆర్జీ-2 ఏరియాలోని వివిధ గనులు, ప్రాజెక్టులను సందర్శించి అధికారులతో కలిసి మాట్లాడారు. ఆనంతరం జీఎం కార్యాలయంలో ఏరియా ముఖ్య అధికారులతో సమావేశమై ఏరియాలో బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత పైన రక్షణ పరమైన చర్యలపైన చర్చించి, ఉద్యోగులు రక్షణ సూత్రాలను పాటించేలా చేయాలని అధికారులకు సూచించారు. జనరల్ మేనేజర్ సేఫ్టీ ఆర్జీ రీజియన్‌గా పదవి బాద్యతలు స్వీకరించిన తరువాత మొదటి సారిగా ఏరియాకు వచ్చిన ఆయనను ఏరియా ముఖ్య అధికారులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమములో ఎస్ఓటుజిఎం ఏం.రాముడు, ఏరియా సేఫ్టి అధికారి ఎస్. సంతోష్ కుమార్, డిజిఎం (సివిల్) ధనుంజయ, డిజిఎం (ఐఇడీ) మురళీకృష్ణ,



డిజిఎం (పర్సనెల్) అనిల్ కుమార్, డీజీఎం (ఫైనాన్స్) వెంకట రామచంద్ర, డీజీఎం (పర్చేజ్) పండరీనాథ్, ఏరియా సర్వే అధికారి ఉజ్వల్ బందోపాధ్యాయ, పర్యావరణ అధికారి కొత్తూర్ సురేశ్ బాబు, అధికారి షరీఫ్ మహ మ్మద్, సీనియర్ ఎస్టేట్స్ అధికారి జే.సునీతా, మేనేజ్మెంట్ ట్రైనీ ఐటి అశ్వనీ పాల్గొన్నారు.

# టీబి ముక్తా భారత్ అభియాన్ కార్యక్రమం

**ముస్తాబాద్ 4 జూన్ (జనంసాక్షి):** ముస్తాబాద్ మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలలో పోతుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉపకేంద్రం ముస్తాబాద్‌లో క్షయ వ్యాధి పై అవగా హన టి.బి ముక్త్ భారత్ అభియాన్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది.మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డా. గీతాంజలి మరియు జిల్లా టి.బి. ప్రోగ్రాం అధికారి డాక్టర్ అనిత ఆధ్వర్యంలో టి.బి ముక్త్ భారత్ అభియాన్ జిల్లా టి.బి.ప్రోగ్రాం అధికారి డాక్టర్ అనిత మాట్లాడు తూ ఇందులో షుగర్, క్యాన్సర్, బీపీ, దీర్ఘకాలిక వ్యాధులు, పొగాకు తీసుకునే వారిలో క్షయ వ్యాధికి గురయ్యే అవకాశం ఎక్కువ గా ఉన్నాయని, క్షయ లక్షణాలు. రెండు వారాలు మించి దగ్గు,జ్వరం, ఆకలి లేకపోవడం, రాత్రిపూట చెమటలు పట్టడం,బరువు తగ్గడం.వున్న వారు తేమడ పరీక్షలు ప్రతి ఒక్కరూ చేయించుకోవాల్సిందిగా సూచించారు, టి.బి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో 71 మంది పైగా టిబి స్క్రీనింగ్ చేశామని 15 మంది అనుమానితుల నుండి తేమడ నమూనాలను సేకరించి ల్యాబ్‌కి పంపించమన్నారు.8 మంది సింటమేటిక్ వాళ్ళనికి సిరిసిల్ల మెడికల్ కాలేజ్ రేడియాలజీ ల్యాబ్‌కి రెఫర్ చేసామని అందులో క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వారికి 6 నెలల పాటు పూర్తి ఉచితంగా పరీక్షలు, మందులు ఇస్తామన్నారు అలాగే నిక్ష్యయ్ పోషన్ ద్వారా వ్యాధి గ్రస్తుతులకు నెలకి 1000/- రూ. పౌష్టికాహారం కోసం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లో టి.బి. ప్రోగ్రాం అధికారి డాక్టర్ అనిత, డా. గీతాంజలి, జిల్లా డిపిపి ఎం బిగిందర్ టి.బి సూపర్వైజర్ ఎస్‌టీఎస్ మహిపాల్, హెచ్ఎస్ ప్రసాద్ పిహెచ్ఎన్ జ్యోతి, ఎల్లగొండమ్మ ఎంఎల్ హెచ్ ఏఎన్ఎంలు కొల్లూరి రేణుక, ఆశా కార్యకర్తలు రేణుక వకుల సరోజన నిర్మల పాల్గొన్నారు.



## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- ఏఎస్ఐ లక్ష్మయ్య



**మల్లాపూర్,జూన్ 04(జనంసాక్షి):** ప్రస్తుతం సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ పూర్తిగా అవగాహన కలిగివుండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక పోలీస్ సిబ్బంది అన్నారు. బుధవారం భరతమాత కూడలి వద్ద ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు సైబర్ నేరాల పట్ల అవగాహన ఉండాలని గ్రామ ప్రజలు నేరాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ లక్ష్మయ్య మాట్లాడుతూ ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 టోల్ ఫ్రీ నెంబరు డయల్ చేసి సమాచారం అందించాలన్నారు. ఫోన్లలో ఓటిపి, ఓఎల్ఎక్స్, పేటిఎం, గూగూల్ పే, పోన్ పే, కేవైసిలను అప్ డేట్ చేయమని వచ్చే మెసేజ్ లకు సందర్శించకూడదన్నారు. ప్రస్తుతం రోజు రోజుకు పెరు గుతున్న ఆన్ లైన్ మోసాలు సైబర్ నేరాలపట్ల అవగాహన కలిగియుండి బంధువులకు, స్నేహితులకు, ప్రజలకు వివరించాలన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న అనేక వెబ్ సైట్ల ద్వారా సైబర్ నేరగాళ్లు నేరాలకు పాల్పడుతున్నారన్నారు. సెల్ ఫోన్లో వచ్చేలోన్ యాప్‌ల జోలికి పోవద్దని ఆయన సూచించారు. సైబర్ నేరాలకు లోనైన బాధితులు వెంటనే పోలీస్ వారికి సంబంధిత వివరాలు అందిస్తే సంబంధిత అక్కౌంట్లను బ్లాక్ చేయడం జరుగుతుందన్నారు. ఎవరైనా పోలీస్ అధికారులమని చెప్పి నేరస్తులు మీపై డ్రగ్స్ కేసు నమోదైయిందని, అసాంఘీక శక్తులతో సంబంధాల ఉన్నాయని ఫోన్ చేసి బెదిరిస్తే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాలన్నారు. ఆయనతోపాటు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ కొమిరెడ్డి రాములు జయంతి

**మల్లాపూర్,జూన్ 03(జనంసాక్షి):** మండలంలోని రేగుంట గ్రామంలో నివేదిత వృద్ధాప్య ఆశ్రమంలో స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు జయంతి యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మహమ్మద్ రైసోద్దీన్ ఆధ్వర్యంలో రేగుంట ఆశ్రమంలో ఉన్న వృద్ధులతో కలిసి కేక్ కట్ చేసిన కోరుట్ల కాంసెన్సీ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ రైసుద్దీన్‌కి అరటి పండ్లు బిస్కెట్ బెడ్ ప్యాకెట్ అందించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడిన ఓయూ జేఏసీ , కాంగ్రెస్ పార్టీ నాయకులు అజీమ్ భాయ్ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓబీసీ జనరల్ సెక్రెటరీ బోయిని హన్మాండ్లు యూత్ మాజీ అధ్యక్షులు జావిడి రాజారెడ్డి రేగుంట జలంధర్ రెడ్డి పాల్గొన్నారు.

## నెరెళ్ళ వారి 72వ పెళ్ళి కానుక అందచేత



**ఇబ్రహీంపట్నం, జూన్ 04,(జనంసాక్షి):** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని తిమ్మపూర్ గ్రామంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ నెరెళ్ళ హేమలత - దేవేంధర్‌లు అందచేస్తున్న తమ గ్రామ అడ్డ బిడ్డ నెరెళ్ళ వారి కళ్యాణ కానుకను బుధవారం రోజున బోడ రాజయ్య సునీత దంపతుల కుమార్తె ప్రియ- రాజేష్‌ల వివాహనికీ రుపాయలు 5016/- చెక్కును మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగాం రాజు గారి చేతుల పైన అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నెరెళ్ళ దేవేంధర్, బోడ రమేష్, బాస మురళి సల్ల గంగనర్సయ్య రాజేషుని కిషన్ టేకుల పల్లి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ విధానాలపై అవగాహన



**ముత్తారం జూన్ 04 (జనంసాక్షి):** ప్రకృతి వ్యవసాయ విధానాలపై జాతీయ సహజ వ్యవసాయం మిషన్ ద్వారా ముత్తారం మండలం మచ్చుపేట గ్రామంలో రైతులకు బుధవారం రోజున వ్యవసాయ అధికారి అనూష అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణానికి మేలు చేయడంతో పాటు, ఆరోగ్యకర జీవనానికి ఉపకరించే స్వచ్ఛమైన పంట ఉత్పత్తులు ప్రకృతి వ్యవసాయం ద్వారా లభిస్తాయన్నారు. అంతేకాకుండా ప్రకృతి సాగు విధానంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. పత్తి తదితరాల్లో అంతర పంటల సాగు వంటివి చేపట్టి, తక్కువ పెట్టుబడితో రైతులకు అధిక ఆదాయం పొందడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపైన ఆసక్తి ఉన్న రైతుల వద్దనుండి పేర్లను నమోదు చేసుకొని వారి భూమి లో మట్టి నమూనాను సేకరించి పరీక్షలను వివరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవో హారిక తోపాటు రైతులు పాల్గొన్నారు.

# దశాబ్దాల కలను నెరవేర్చిన యువనేత వొడితల ప్రణవ్

- ప్రణవ్‌కు ధన్యవాదాలు తెలిపిన గ్రామస్తులు

**హుజురాబాద్, జూన్ 4 (జనంసాక్షి) :** హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామంలో దశాబ్దాల కాలంగా స్మశాన వాటిక లేకపోవడం గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవడం పరిపాటిగా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో గ్రామ ప్రజలు వొడితల ప్రణవ్ కు విన్నవించుకోవడం జరిగింది. అట్టి సమస్యలను తెలుసుకున్న ప్రణవ్ ప్రత్యక్షంగా వెళ్లి అక్కడి స్థితిగతులు గమనించి ఖచ్చితంగా తుమ్మనపల్లి గ్రామ ప్రజలకు స్మశాన వాటిక అవసరం ఉందని గ్రహించి, అట్టి స్మశాన వాటిక నిర్మాణానికి అయ్యే ఖర్చు నేను భరిస్తానని, అలాగే స్మశాన వాటిక అభివృద్ధిలో నేను భాగస్వామ్యం అవుతానని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట తప్పకుండా నేడు అట్టి పనులకు శ్రీకారం చుట్టి స్మశాన వాటిక పనులు స్వయంగా తానే చేపిస్తూ తుమ్మనపల్లి గ్రామ ప్రజలకు ఇచ్చిన మాట తప్పకుండా చెప్పిన పనిని చెప్పిన సమయానికి చేస్తూ గ్రామ ప్రజల సౌకర్యార్థం స్మశాన వాటిక పనులు చేపిస్తుండడం గ్రామ ప్రజలకు ఆనందాన్నిస్తుంది. ఇట్టి పనిని గత దశాబ్దాలుగా అనేక మంది నాయకులకు విన్నవించిన కానీ పట్టించుకున్న నాథుడు లేకుండా పోయారనీ కానీ ఒడితల ప్రణవ్ బాబు ప్రత్యక్షంగా రావడమే



కాకుండా వచ్చి చూసి ప్రజలు పడుతున్న కష్టాలకు చలించి నేను స్మశాన వాటిక నిర్మిస్తానని మాట ఇచ్చి పనులు చేపిస్తుండడం గ్రామ ప్రజలు అందరూ సంతోషాన్ని వెలిబుచ్చారు ఇలా ఇచ్చిన మాట నెరవేర్చిన నాయకుడు హుజురాబాద్ నియోజకవర్గంలో లేడని కొనియాడుతున్నారు.

## జీఎం (సేఫ్టీ) మధుసూదన్‌కు సన్మానం

**గోదావరిఖని, జనంసాక్షి :** జీఎం సేఫ్టీ ఆర్‌జీ రీజియన్‌కు నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎస్.మధుసూదన్‌ను జీడీకే.11వ ఇంక్లయిన్ అధికారులు, స్టాఫ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గని ఏజెంట్ చిలక శ్రీనివాస్, గని మేనేజర్ బి.మల్లేశం, సేఫ్టీ అధికారి మల్లేష్, కొమరయ్య, ఈఎస్ఓ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఆర్‌జీ-1లో రోస్టర్ రిజిస్టర్స్ తనిఖీ




**గోదావరిఖని, (జనంసాక్షి) :** సింగరేణి ఆర్‌జీ-1 ఏరియా జీఎం కార్యాలయంలో ప్రమోషన్లు (ఎస్‌టీ రిజర్వేషన్లు)కు సంబంధించి సింగరేణి యస్‌టి చీఫ్ లైజన్ ఆఫీసర్ వీసం కృష్ణయ్య ఆయన బృందం రోస్టర్ రిజిస్టర్స్ తనీఖీ చేశారు. ఈ సందర్భంగా యస్‌టి చీఫ్ లైజన్ ఆఫీసర్ వీసం కృష్ణయ్య మాట్లాడుతూ ఆర్.జి-1 ఏరియాలో యస్‌టి ఉద్యోగస్తులకు కేటాయించిన రోస్టర్ విధానం అమలవుతున్న ప్రమోషన్ల వివరాలు రోస్టర్ రిజిస్టర్స్ తనీఖీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో యస్‌టి అసోసియేషన్ ప్రతినిధులు డి.పంతుల డిజియం, ఎ.భాస్కర్‌రావు, అడిషనల్ మేనేజర్ కొత్తగూడెం, బుక్య నాగేశ్వరరావు, జనరల్ సెక్రటరీ, ఆర్జీ.1ఏరియా అధికారులు, ఎజియం (ఐఇడి) ఎ.ఆంజనేయులు, డిజియం (పర్సనల్) కిరణ్ బాబు, ఆర్జీ.1 యస్‌టి లైజన్ ఆఫీసర్‌కారం పద్మ, జయపాల్‌జాదవ్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్స్ శ్రావణ్‌కుమార్, హన్మంతరావు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం పంపిణీ
## పరిశీలించిన బిజెపి నాయకులు



**బోధన్, జూన్ 4 (జనంసాక్షి) :** వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని, ప్రజలు ఇబ్బంది పడకుండా ప్రధానమంత్రి మోడీఆదేశాల మేరకు భారతదేశ ప్రభుత్వం వర్షా కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఇబ్బంది కలగకుం డా 3 నెలలకు సరిపడా బియ్యాన్ని రేషన్ షాపుల ద్వారా ఈ నెల మొత్తం అనగా జూన్ 1 నుండి 30 వరకు ఇవ్వాలని నిర్ణయించిందని అందులో భాగంగా బుధవారం బోధన పట్టణ బిజెపి నాయకులు పట్టణంలోని రేషన్ దుకాణాలను పరిశీలించారు. ప్రతి కుటుంబంలో ఒక్కో సభ్యునికి ఇచ్చేటు వంటి 6 కిలోల బియ్యంలో 5 కిలోల బియ్యాన్ని కేంద్ర ప్రభుత్వం ఇస్తుం దని కేవలం 1 కిలో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఈ విష యాన్ని రేషన్ డీలర్ వారు ఖచ్చితంగా ప్రజలకు తెలియచేయాలని కోరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటో ప్రతి రేషన్ షాపులో పూర్తి వివరా లతో పెట్టాలని బోధన్ పట్టణ అధ్యక్షులు శ్రీ పసుపులేటి గోపి కిషన్ డిమా ండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బోధన్ పట్టణ బిజెపి మాజీ ఫ్లోర్ లీడర్ మాసిన వినోద్ (చిన్న) ప్రధాన కార్యదర్శి రాజులదేవి పవన్ కుమార్, బీజేవైఎం అధ్యక్షుడు ఎనుగంటి గౌతమ్ గౌడ్, అధ్యక్షుడు కస్ప లింగం, మాజీ దళిత మోర్చ అధ్యక్షులు కలికోటే కృష్ణ, మాజీ దళిత మోర్చా ఉపాధ్యక్షులు అడ్లూరి ఫణి, భాజపా సభ్యులు దుద్దెల విజయ్, బండారుపల్లి కిరణ్, గుడుమల శ్రీకాంత్, పాల్గొన్నారు.

## భూభారతి రెవెన్యూ సదస్సులను అన్ని గ్రామ పంచాయతీ పరిధిలో నిర్వహించాలి

**చొప్పదండి ,జూన్ 4 (జనంసాక్షి):** భూ భారతి -2025 రెవెన్యూ సదస్సు లను అన్ని గ్రామ పంచాయతీ పరిధిలో నిర్వహించాలని బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నియోజకవర్గ ఇన్చార్జి బందారపు అజయ్ కుమార్ గౌడ్ కోరారు. రెవెన్యూ గ్రామ పరిధిలో నిర్వహిస్తే మిగిలిన గ్రామాలు ప్రజలు ఇబ్బందుల గురవుతారని, అన్ని సమస్యలు చెప్పుకునే అవకాశం వారికి రాదని అన్నారు. గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహిస్తేనే వారి సమస్యలు చెప్పుకునేందుకు వీలవుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని చెప్పుకునే ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి కానీ తోతూ మంత్రంగా నిర్వహించి వెళ్తామంటే ప్రజలకు ఉపయోగపడదని పేర్కొన్నారు. వెంటనే వారి నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో ఈ భూభారతి కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు.

## మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు



**రుద్రంగి జూన్ 4 (జనంసాక్షి):** రుద్రంగి మండల కేంద్రంలో బుధవారం తూర్పు వాడ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు ఆకుల గంగాధర్ మరియు నాయకులు మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం పోచమ్మ బోనాలు తీయడం అనాది నుంచి వస్తున్న ఆచారం అని అన్నారు. పాడి పంటలు సమృద్ధిగా పండి ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారికి ప్రత్యేకంగా సంవత్సరం బోనాలు సమర్పి స్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘనాయకులు సంఘసభ్యులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ
## వైస్ చైర్మన్‌ను సన్మానించిన గ్రామస్తులు



**బోధన్, జూన్ 4 (జనంసాక్షి) :** బోధన్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా నియమితులైన నడిపి వసంత్ రెడ్డిని బుధవారం ఏరాజ్ పల్లి గ్రామ ప్రజలు, యువత, వివిధ సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంజీవరెడ్డి మాట్లాడుతూ, పార్టీ కోసం కష్టపడుతూ అన్ని కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటున్న వసంత్ రెడ్డికి పదవి రావడం చాలా ఆనందకరమైన విషయమన్నారు. అలాగే పార్టీలకు అతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని సంజీవరెడ్డి స్పష్టం చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులుగా సూర్య రవిని ఎన్నుకున్నారు.

## బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

- మంథని సీఐ రాజు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని పోలీస్ స్టేషన్ లో సిఐ రాజు ఆధ్వర్యంలో బుధవారం పీస్ కమిటీ సభ్యులతో బక్రీద్ పండుగ సందర్భంగా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంథని సీఐ రాజు మాట్లాడుతూ.. బక్రీదు పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా అందరు సహకరించాలని పీస్ కమిటీ సభ్యులకు సూచనలు చేశారు. ఎవరైనా అవాంఛనీయ సంఘటనలకు పాల్పడినచో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశం లో మంథని సీఐతో పాటు మంథని ఎస్సై రమేష్, రామగిరి ఎస్సై చంద్ర కుమార్, ముత్తారం ఎస్సై నరేష్‌లు పాల్గొన్నారు.

## లాయర్స్ ఇండియా ఆర్గనైజేషన్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్‌గా ఇనుముల నియామకం



**మంథని, (జనంసాక్షి) :** జాతీయలాయర్స్ ఇండియా ఆర్గనైజేషన్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్‌గా మంథని పట్టణానికి చెందిన హైకోర్టు న్యాయవాది ఇనుముల సత్యనారాయణను నియమిస్తూ లాయర్స్ ఇండియా ఆర్గనైజేష న్ జాతీయ కార్యదర్శి పొన్నం రవీందర్ నియామక ఉత్తర్వులు అందించారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో లాయర్స్ ఇండియా ఆర్గనైజేషన్ ద్వారా తెలంగాణ రాష్టంలో సంస్థ కార్యక్రమాలను విస్తరించాలని, లీగల్ అవేర్నెస్, న్యాయవాదుల సంక్షేమ కార్యక్రమాలు,లీగల్ సెమినార్లు, న్యాయ సలహా క్యాంపులు,సంస్థ ఆధ్వర్యంలో ప్రజా ప్రయోజ నాల వాజ్యాల దాఖలు, సంస్థ ఆధ్వర్యంలో అధికార, న్యాయ, ప్రభుత్వ సంస్థలకు వినతులు ఇవ్వడం, స్థానిక న్యాయవాదులను జిల్లా, లీగల్ కమిటీల్లో నియామకం చేయాలని ఆ నియామకం ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా హైకోర్టు న్యాయ వాది ఆలే నర్సింహా కి కూడా ఈరోజు నియామకం ఉత్తర్వులు అందించారు. ఈ సందర్భంగా తమకు పదవీ ఇచ్చి ప్రోత్సాహం అందించిన లాయర్స్ ఇండి యా ఆర్గనైజషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి పొన్నం రవీందర్‌ని వారు శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలియజేశారు.

## భూ సమస్యలకు ఇక శాశ్వత పరిష్కారం

- మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్




**మంథని, (జనంసాక్షి) :** భూ సమస్యలన్నీ ధరణి చట్టంతోనే వచ్చాయని, తమ ప్రభుత్వం తీసుకొస్తున్న భూభారతి చట్టం ద్వారా నిఖార్సైన రికార్డులు తయారు చేసి రైతుల భూములకు శాశ్వత పరిష్కారం చూపుతామని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. పెద్దపల్లి జిల్లా మంథని మండలం గుంజపడుగు గ్రామంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో తహసిల్దార్ కుమారస్వామి, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల భూములు సర్వే చేయించి సంపూర్ణంగా సరిహద్దులు గుర్తించి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేయడమే ఈ చట్టం లక్ష్యమన్నారు. ఈ నెల 20వ తేదీ వరకు జరిగే రెవెన్యూ సదస్సులను రైతులు వినియోగించుకోవాలని కోరారు. రెవెన్యూ సదస్సుల్లో రైతులు తమ భూ సమస్యలపై తగు పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ యంత్రాంగం భూ భారతి చట్టం అమలుపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్ఐ అనిల్ కుమార్, రెవెన్యూ సిబ్బంది సతీష్, వరలక్ష్మీ, మధుకర్, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ త్రాగు నీటి సరఫరా కలుషితం కావడం లేదు

○ అదనపు కలెక్టర్ డి.వేణు ○ కబ్జాకు గురైన 70 ఎకరాల రికవరీకి చర్యలు ○ అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన చేపల చెరువు నిర్మూలిస్తాం ○ మోటార్లకు విద్యుత్ సరఫరా నిలిపి వేయాలని ఎన్.పి.డి.సి.ఎల్. కు ఆదేశం ○ ఎల్లంపల్లి ప్రాజెక్టు ను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అదనపు కలెక్టర్



**పెద్దపల్లి,జూన్ 04(జనంసాక్షి) :**
ఎల్లంపల్లి నుంచి హైదరాబాద్ మహా నగరానికి సరఫరా చేసే త్రాగు నీటిలో ఎటువంటి కలుషిత పదార్థాలు లేవని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అదనపు కలెక్టర్ డి.వేణు, హెచ్.ఎం. డబ్ల్యూ.ఎస్ సైట్ ఇంజనీర్ , సంబంధిత అధికారులతో కలిసి ఎల్లంపల్లి ప్రాజెక్టు పరిసర ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ హైదరాబాద్ నగరానికి సరఫరా చేసే త్రాగు నీటి ముందుగా హెచ్.ఎం. డబ్ల్యూ.ఎస్ సైట్ ఇంజనీర్ తో కలిసి పరిశీలించి అవసరమైన పరీక్షలు నిర్వహించి, హైదరాబాద్ కు పంపే త్రాగు నీటిలో ఎటువంటి కలుషిత పదార్థాలు కల్వడం లేదని సైట్ ఇంజనీర్ రిపోర్ట్ ఇచ్చారని, శుభ్రమైన త్రాగునీటి సరఫరా హైదరాబాద్ నగరానికి ఎల్లంపల్లి నుంచి సరఫరా చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. నీటిపారుదల శాఖ కు సంబంధించి సుమారు 70 ఎకరాల అసైన్డ్ భూమి కబ్జా కు గురైనట్లు, ఇక్కడ ఎటువంటి అనుమతులు లేకుండా చేపల చెరువు (ఫిష్ పాండ్) వేసినట్లు గమనించామని, ప్రభుత్వ భూముల కబ్జా చేసి చేపల చెరువు వేసిన వారి పై పోలీస్ కేస్ నమోదు చేశామని, 70 ఎకరాల ప్రభుత్వ భూమిని మళ్ళీ స్వాధీనం చేసుకోవాల్సిందిగా ఈఈ నీటి పారుదల శాఖ అధికారికి ఆదేశాలం జారీ చేశామని అదనపు కలెక్టర్ తెలిపారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి మోటార్ల ద్వారా నీటి లిఫ్ట్ చేసి చేపల చెరువులో కలుపుతున్నారని, మోటార్లకు విద్యుత్ సరఫరా నిలిపివేయాలని మత్స్య శాఖ అధికారులు ఎన్.పి.డి.సి.ఎల్.కు సమాచారం అందించారని, అక్రమంగా జరుగుతున్న నీటి ఎత్తిపోతల వ్యవస్థ పూర్తి స్థాయిలో తొలగించేందుకు నీటి పారుదల శాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, అంతర్గాం తహసిల్దార్,మత్స్య శాఖ సహాయ సంచాలకులు, ఈఈ నీటిపారుదల శాఖ. రామగుండం, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ కాలనీలుగా తీర్చిదిదెందుకు

# ప్రజలు సహకరించాలి

ం మున్సిపల్ కమిషనర్ మమ్మద్ నియాజ్



**సుల్తానాబాద్,జూన్ 04(జనంసాక్షి) :**
మున్సిపల్ పరిధిలోని ప్రతి కాలనీ, స్వచ్ఛ కాలనీలుగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్ పేర్కొన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో 100 రోజుల ప్రణాళికలో భాగంగాశానిటేషన్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమీషనర్ మొహమ్మద్ నియాజ్ మాట్లాడుతూ స్వచ్ఛత పై తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ప్రజలందరూ కాలనీలను పరిశుభ్రంగా చూసు కుంటే ఎలాంటి రుగ్మతలు దరి చేరవని, తద్వారా ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. నిత్యం కాలనీలకు వచ్చే మున్సిపల్ చెత్త సేకరణ వాహనాలకు విధిగా తడి, పొడి చెత్తను అందించాలని రోడ్లపై మురుగు కాలువలలో వేయవద్దని తెలిపారు. అనంతరం మున్సిపల్ పరిధిలో నిర్వహిస్తున్న నర్సరీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటేషన్ సిబ్బందితో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి..

❑ కేంద్ర ప్రభుత్వం తాలూకులను విరమించాలి.. ❑ మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలి..

❑ జిల్లా రౌండ్‌టేబుల్ సమావేశంలో వామపక్ష నాయకుల డిమాండ్..



**గోదావరిఖని, జనంసాక్షి :**
ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలనీ, కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించాలని, మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేస్తూ పెద్దపల్లి జిల్లా గోదావరిఖని భాస్కరరావు భవన్లో జిల్లా వామపక్ష పార్టీల రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి సిపిఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఈ.నరేష్ అధ్యక్షత వహించగా సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, సిపిఎం జిల్లా కార్యదరి వై.యాకయ్య, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐ.కృష్ణ, సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు దాముక లచయ్య మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరిట కేంద్ర ప్రభుత్వం నరమేధాన్ని కొనసాగిస్తుందన్నారు. మావోయిస్టు పార్టీ కార్యకర్తలు ఆదివాసీలు దాదాపు 500 మందికి పైగా ఈ హత్యాకాండలో మరణించా రన్నారు. కేంద్రంలో ఆర్ఎస్ఎస్ బిజెపి నాయకత్వం లోని మోడీ ప్రభుత్వం దేశంలో ఉన్న చట్టాలు, నిబంధనలు కానీ, సాయుధ ఘర్షణలకు సంబంధించిన నియమాలు కానీ ఏమాత్రం పట్టించుకోకుండా మావోయిస్టు పార్టీ నాయకులను,కార్యకర్తలను భౌతికంగా నిర్మూలించే కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ ప్రాంతంలో నివసిస్తున్న ఆదివాసీలను గురించి ఏమాత్రం పట్టించుకోకుండా నిరంకుశంగా వారిని కూడా హతమరుస్తుందన్నారు. మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని చర్చలకు సిద్ధమని తెలియజేస్తూ ప్రకటించిన స్పందించకుండా 2026 మార్చి కల్లా మావోయిస్టు రహిత దేశంగా మారుస్తామని సాక్షాత్తు కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ప్రకటిస్తూ నరమేధాన్ని కొనసాగిస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం సాగిస్తున్న ఈ దుశ్చర్యలను ఖండిస్తూ ఇప్పటికైనా కాల్పుల విరమణ ప్రకటించి మావోయిస్టు పార్టీతో శాంతియుత చర్చలు జరపాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఈనెల 14న హైదరాబాద్‌లో జరిగే మహాధర్నను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో వానపక్ష పార్టీల నాయకులు గౌతమ్ గోవర్ధన్, మహేశ్వరి, ఐ.రాజేశం, తోకల రమేష్, రామచందర్, కే.కనకరాజు, ఎం.దుర్గయ్య, చంద్రశేఖర్, సారయ్య, కరీం, సూర్య, ఎడ్ల రవికుమార్, బి.రాజనర్సు, తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న

# ఎమ్మెల్యే విజయ రమణారావు



**సుల్తానాబాద్,జూన్ 04(జనంసాక్షి) :**
దివంగత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అమిరి శెట్టి రామచంద్రం కుమారుడు అమిరిశెట్టి రాకేష్ వివాహం స్థానిక యశోద నరహరి ఫంక్షన్ హాల్లో జరగగా, బుధవారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే విజయ రమణారావు వెంట అమిరిశెట్టి రాజలింగం, అమి రిశట్టి తిరుపతి, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అక్బర్ అలీ, మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి మహేందర్, మాజీ సర్పంచ్ సాయిరి పద్మ, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ నేతలు కుమార్ కిషోర్, గాజుల రాజమల్లు, వలస నీలయ్యా, తోపాటు మేఘమాల తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మాజీ సర్పంచ్ అంతటి పుష్పలత, తదితరులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

# నగరపాలక సంస్థలో ఇక నుండి 60 డివిజన్లు..

ముసాయిదా నోటిఫికేషన్ విడుదల చేసిన అరుణశ్రీ..



గోదావరిఖని, జనంసాక్షి :
రామగుండం నగర పాలక సంస్థను 60 వార్డులుగా విభజిస్తూ ముసాయిదా నోటిఫికేషన్ విడుదల చేసినట్టు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), కమిషనర్ (ఎఫ్ఎసి) జె.అరుణశ్రీ తెలిపారు.ఈ మేరకు ముసాయిదా నోటిఫికేషన్ ప్రచురించి నగరపాలక సంస్థ కార్యాలయం నోటీస్ బోర్డుపై ప్రదర్శనకు ఉంచినట్లు ఆమె తెలిపారు.ముసాయిదాకు సంబంధించి అక్షేపణలు, సలహాలు, సూచనలు ఉంటే ఈనెల 11వ తేదీ వరకు రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో సమర్పించాలని కోరారు.నగరంలో రోడ్లపై విచ్చలవిడిగా తిరుగుతున్న పశువులను వాటి యజమానులు వెంటనే తోలుకువెళ్లాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), కమిషనర్ (ఎఫ్ఎసి) జె.అరుణశ్రీ ఒక ప్రకటనలో కోరారు.ప్రధాన రహదారుల వెంబడి పశువులు తిరుగుతుండడంతో రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఏర్పడుతున్నదని అన్నారు. రోడ్లపై తిరుగుతున్న పశువులను గుర్తించి గోశాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు.తమపశు వులను తీసుకెళ్ళి యజమానులు సహకరించాలని కోరారు. చెత్త బయట వేయకుండా మున్సిపల్ వాహనాలకే అందించాలని రామగుండం నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి కోరారు.వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా బుధవారం మేడిపల్లి సెంటర్, అన్నపూర్ణకాలనీ తదితర ప్రాంతాల్లో 'తడిచెత్త,పొడిచెత్త వేరు చేయడం, ప్రతి ఇంటి నుండి చెత్త సేకరించడం'పై ప్రజల్లో అవగాహన కల్పించడానికి మెప్మా ఆద్వర్యంలో స్వశక్తి మహిళలతో ర్యాలీ నిర్వహించారు.తడిచెత్తను పచ్చరంగు డబ్బాలో, పొడిచెత్తను నీలంరంగు డబ్బాలో, ప్రమాదకరమైన చెత్తను ఎర్రరంగు డబ్బాలో వేసి అందించాలని కోరారు. ఈ ర్యాలీలో సానిటరీ ఇన్‌స్పెక్టర్ కిరణ్, మెప్మా టిఎంసి మౌనిక, సిఓలు శ్వేత, ఊర్మిళ, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్, ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్, ఆర్‌పిలు, స్వశక్తి మహిళలు పాల్గొన్నారు.

# పశువుల అక్రమ రవాణాను అడ్డుకొని తీరాలి






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 4 (జనంసాక్షి)**
కామారెడ్డి జిల్లాలో పశువుల అక్రమ రవాణాను నియంత్రించేందుకు జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర మాచారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఘన్పూర్ చెక్‌పోస్ట్, భిక్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని టోల్‌ప్లాజా, బస్వాపూర్ చెక్‌పోస్టులను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పశువుల అక్రమ రవాణా నియంత్రణకు జిల్లాలో నిరంతర పర్యవేక్షణ జరగాలన్నారు. నిబంధనలను ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెక్పోస్ట్ వద్ద విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండి వాహనాలు తనిఖీ చేయాలని సూచించారురాత్రి సమయంలో తప్పకుండా టార్చ్ లైట్ ఉపయోగించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లాలో పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు జిల్లా సరిహద్దుల్లో మొత్తం ఏడు చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామని, వీటిలో 24 గంటలు నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు. పోలీసు శాఖతో పాటు ఇతర సంబంధిత శాఖల సిబ్బంది సమన్వయంతో షిఫ్ట్‌ల వారీగా విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. చెక్‌పోస్టుల వద్ద వాహనాల తనిఖీ, వాహనాల ఎంట్రీ రికార్డుల పరిశీ లనను స్వయంగా పరిశీలించి, అక్కడ విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందికి తగిన సూచనలు చేశారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పశువుల రవాణా విషయంలో ఎలాంటి వివాదాలు తలెత్తకుండా ముందస్తు చర్యగా ప్రత్యేక చెక్‌పోస్టులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా జంతువుల అక్రమ రవాణావంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. సంబంధిత వాహనాల్లో చట్టబద్ధమైన ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా ఉండాలని, అక్రమ రవాణా జరిగితే సంబంధిత వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదే విధంగా ఏ వ్యక్తి లేదా సంస్థ స్వయంగా వాహనాలను ఆపకూడదనీ, ఈ విషయంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా అనుమానాస్పద అక్రమ రవాణా గమనించిన పక్షంలో వెంటనే డయల్ 100 కు గాని లేదా నేరుగా సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా సోషల్ మీడియాలో ద్వేషపూరిత, రెచ్చగొట్టే మరియు అసభ్యకరమైన పోస్టులు పెడితే, వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా, మత సామరస్యంతో జరుపుకునేలా అవసరమైన చోట్ల ముందస్తుగా పటిష్టమైన పోలీసు బందోబస్తు, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పి తెలిపారు.



## బదిలీపై వెళ్లిన అధికారికి ఆత్మీయ వీడ్కోలు సన్మానం

**యైటింక్లయిన్ కాలనీ జూన్ 04 (జనంసాక్షి) :**
ఆర్జీ-2 ఏరియాలో రెస్క్యూ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహించి నైనీ బ్లాక్ ప్రాజెక్ట్ అధికారిగా వెళ్ళుతున్న బింగి మాధవ రావుని జిఎం కార్యాలయంలోని కన్ఫెరెన్స్ హాల్ నందు బుధవారం అఫిషియేటింగ్ జనరల్ మేనేజర్ మాలోత్ రాముడు, ఏరియాలోని అధికారులు శాలువాలతో సన్మానించి జ్ఞాపిక అందజేశారు. ఆర్జీ-2 ఏరియా వివిధ హెూదాలలో సంస్థ పురోభివృద్ధికి కృషి చేసి, రెస్క్యూ సూపరింటెండెంట్‌గా ఎంతో సమర్థవంతంగా పని చేసి నైనీ బ్లాక్ ప్రాజెక్ట్ అధికారిగా బదిలీ వెళ్ళుతున్నచోట కూడా ఇదే విధమైన పని విధానాన్ని అవలబించి మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమములో ఏజెంట్ వకీల్ పల్లి ఏ.నెహ్రూ, ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్ కుమార్, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, డిజిఎం ఫైనాన్స్ వెంకటరామచంద్ర, ఏరియా సర్వే అధికారి ఉజ్వల్ బదోపాధ్యాయ, రెస్క్యూ సూపరింటెండెంట్ జి.రాజేందర్ రెడ్డి, ఎస్ఇ బేస్ వర్క్‌షాప్ జనార్ధన్, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, సీనియర్ ఎస్టేట్ అధికారి జె.సునీత, ఐటీ ప్రోగ్రామర్ అశ్వని తదితరులు పాల్గొన్నారు.

## సమతా గ్రంథాలయానికి ఆర్థిక సాయం..

**గోదావరిఖని, జనంసాక్షి :**
సామాజిక సేవకులు, నటుడు కరోనా క్రియేషన్స్ అధినేత, న్యూ ఇండియా పార్టీ రామగుండం నియోజకవర్గ అధ్యక్షులు వేముల అశోక్ జన్మదినం సందర్భంగా సమతా గ్రంథాలయానికి రూ.2వేల విరాళం అందజేశారు. అనంతరం ఆయన చరవాణిలో మాట్లాడుతూ చిన్నారులకు జ్ఞానం పెంపొందించే కథల పుస్తకాలు విద్యా సంబంధిత పుస్తకాలు కొనుగోలు చేయమని సమతా గ్రంథాలయ నిర్వాహకులు దుర్గం ప్రమీల-నగేష్‌ను కోరారు. అభీష్టం మేరకు పిల్లలకు సంబంధించిన అన్ని రకాల పుస్తకాలను కొనుగోలు చేసి అందుబాటులో ఉంచుతామని సమత గ్రంథాలయం నిర్వాహకురాలు దుర్గం ప్రమీల-నగేష్ తెలుపుతూ సమతా ఫౌండేషన్, సమతా గ్రంథాలయం కమిటీ అందరి తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో పదికాలాలపాటు చల్లగా ఉంటూ ఎల్లప్పుడూ ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. గ్రంథాలయానికి విరాళం ఇచ్చినందుకు వేముల అశోక్‌కు ధన్యవాదాలు తెలిపారు.



## ఆర్థిక ఇబ్బందులతో
# ఒకరి ఆత్మహత్య

తాడ్వాయి **జూన్ 4 జనంసాక్షి**
తాడ్వాయి మండలంలోని కంకల గ్రామంలో మంగళవారం రాత్రి హార్థిక ఇబ్బందులతో ఒకరి ఆత్మహత్య చేసుకున్నట్లు తాడ్వాయి ఎస్సై మురళి తెలిపిన వివరాల ప్రకారం
నిన్న రాత్రి ఫిర్యాది అయినా కంకల్ గ్రామస్తురాలైన కురుమే సాయవ్వ ఇచ్చిన ఫిర్యాదు ఏమనగా తేదీ 03-06-2025 రోజున కామారెడ్డికి నేను నా పని నిమిత్తము వెళ్ళినాను అలాగే ఫిర్యాదు భర్త అయినా కురుమే మల్లేష్ తండ్రి బాయ్ అన్న వయస్సు 52 సంవత్సరములు కులము కురిమి నివాసము కనకల్ గ్రామము తాడ్వాయి మండలం గారు తన భార్య అయినా కురుమేసాయవ్వతో నేను కులానికి వెళ్లి దున్నిపిస్తానని చెప్పి వెళ్ళినారు అలాగే నేను కామారెడ్డి నుండి నా పని ముగించుకొని కనకల్ గ్రామమైన మా ఇంటికి సాయంత్రం 6 గంటలకు వచ్చి సరికి నా భర్త కనిపించలేదు వెంటనే నా భర్త గురించి చుట్టుపక్కల వెతికినాను బంధువులైన్లకు ఫోన్ చేసి అడిగినాను నేను అదే రాత్రి మా కులస్తులతో కలిసి మా వ్యవసాయ భూమి వైపు రాత్రి సుమారు 9:30 గంటలకు వెళ్లి చూడగా మా చేనులో ఈదుల వాగు కాలువ లో గల మేడి చెట్టుకు వైరు తాడుతో ఉరి వేసుకుని చనిపోయినాడు కారణం ఏమనగా కురుమే మల్లేష్ ముగ్గురు కూతుర్ల పెళ్లి చేయడము అలాగే ప్రక్కన ఉన్న పంట చేనును కొనడం వలన ఆర్థిక ఇబ్బందులతో గురి అయ్యి చెట్టుకు ఉరివేసుకొని చనిపోయినాడు ఇట్టి విషయము ఈరోజు ఉదయం పోలీస్ స్టేషన్కు వచ్చి పోలీసు వారికి దరఖాస్తు ఇవ్వగా టీ మురళి ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు.

## తెలంగాణ ఉద్యమంలో అమరులైంది అణగారిన వర్గాలే

**నిజామాబాద్ జిల్లా బ్యూరో జూన్ 04 (జనంసాక్షి) :**



తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో అమరులైంది అణగారిన వర్గాలేనని బీసీ, ఎస్సీ, ఎస్టీ బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఇంచార్జి ప్రేమ్ అన్నారు. జేఏసీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వినాయక్ నగర్ లో గల తెలంగాణ అమరవీరుల స్థూపనికి తెలంగాణ బీసీ ఎస్సీ ఎస్టీల అమరవీరుల స్తూపంగా నామకరణం చేశామని అయన అన్నారు. తెలంగాణ ఉద్యమంలో బలై పోయిన అమరవీరులంతా 99% బీసీ ఎస్సీ ఎస్టీ పేద ప్రజలే అని, అధికారం లోకి వచ్చిందంత అగ్రకుల దొరలు, విషం బీసీ ఎస్సీ ఎస్టీ లకు వచ్చిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సుమన్ మహారాజ్, జిల్లా అధ్యక్షులు మహిపాల్ మహారాజ్, బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ జిల్లా ప్రతినిధులు ప్రశాంత్, డీఎస్పీ మండల అధ్యక్షులు మైపాల్, ముఖ్య నాయకులు గోపి, మోహన్, ఆత్మ గౌరవ్ పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన
# జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు



**నాగిరెడ్డిపేట్, జూన్ 4 జనం సాక్షి**
మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపులను జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు తనిఖీ చేశారు. తనిఖీలు భాగంగా రైతులకు అందుబాటులో ఉన్న విత్తనాలు,వాటికి సంబంధించిన సర్టిఫికెట్లు,స్టాక్ రిజిస్టర్లు,బిల్ బుక్కులు, లైసెన్సులను తనిఖీ చేశారు. రైతులకు న్యాయమైన గుర్తింపు పొందిన కంపెనీ విత్తనాలు మాత్రమే అమ్మాలని నక్లీ విత్తనాలు అమ్మితే పిడిఎఫ్ కింద కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు అనిల్ కుమార్, మహమ్మద్ నదీమ్ ఉద్దీన్,ఎల్లారెడ్డి సిఐ రవీందర్ నాయక్,ఎస్సై మల్లారెడ్డి,ఏవో సాయికిరణ్ ఉన్నారు.

## సూర్యనారాయణ సంతాపసభలో..
### - రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు..

**గోదావరిఖని, జనంసాక్షి :**



ఇందారం వన్-ఎ గనిలో ఎలెక్ట్రికల్ ఫోర్‌మెన్‌గా పదవీవిరమణ పొంది హైదరాబాద్‌లో నివసిస్తున్న సూరంపూడి సూర్యనారాయణ గారు గత నెల 25 వ తేదీన ఆకస్మాత్తుగా మరణించినారు. బుధవారం ఆయన స్వగృహంలో జరిగిన సంతాపసభలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధానకార్యదర్శి ఆళవందార్ వేణుమాధవ్ మాట్లాడుతూ మృదుస్వభావి, స్నేహశీలుడు సూర్యనారాయణ మరణించడం బాధాకరమని, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన కుటుంబానికి ఎల్లావేళలా సహాయ, సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతికలగాలని భారతీయ మజ్దూర్ సంఘ్ నాయకులు పులి రాజిరెడ్డి, సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సలహాదారులు టి.ఉమాకర్, సంయుక్త కార్యదర్శి ఎస్.నర్సింగ్ రావు, రామరాజు, నరేందర్‌రెడ్డి, రాజనర్సు, సుభాష్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు రెండు నిమిషాలు మౌనం వహించి..శ్రద్ధాంజలి ఘటించారు.

# రైతులకు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి



**మేడిపల్లి, జూన్ 4 (జనంసాక్షి)**
మేడిపల్లి తహసిల్దార్‌కి వినతి పత్రం సమర్పించిన బిజెపి నాయకులు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు తీవ్ర అన్యాయాన్ని ప్రశ్నిస్తూ రైతులకు భరోసా కల్పించేందుకు రైతు సమస్యలను ప్రభుత్వం దృష్టికి చేరేలా భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు చిట్యాల సురేష్ గారి ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది... ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్న కనీసం వ్యవసాయానికి పెట్టుబడి పెట్టే స్థితిలో లేని రైతుకి తక్షణమే రైతుబంధు విడుదల చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో భాగంగా ఎకరానికి 15 వేల రైతుబంధు తక్షణమే రైతు ఖాతాలో జమ చేయాలని, రైతులందరికీ పూర్తి రుణమాఫీ కల్పించాలని, ప్రతి క్వింటాలు ధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇవ్వాలనీ, అనేక సంవత్సరాలుగా వ్యవసాయ రంగంలో సబ్సిడీ కింద రైతులకు చెందిన వ్యవసాయ పనిముట్లు కూడా రైతులకు అందించాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు చిట్యాల సురేష్ కోరారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంట్ కో కన్వీనర్ క్యాతం దశరథ రెడ్డి, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు %వాచీ% రెడ్డి, మాజీ సర్పంచ్ మామిడి ధర్మారెడ్డి, బత్తుల రమేష్, యువమోర్చ మండల అధ్యక్షులు గోస్కి మధు, హన్మంతా చారి, చందా రమేష్,కట్ట విషు, సత్యనారాయణ, భూమేష్ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...




## తనుగుల గ్రామంలో భూ భారతి -రెవిన్యూ సదస్సులు..

◆ భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు..
◆ జమ్మికుంట తహసిల్దార్ నల్ల వెంకటరెడ్డి..

**జమ్మికుంట, జూన్ 04(జనం సాక్షి):**
జమ్మికుంట మండలం తనుగుల గ్రామంలో మంగళవారం రోజున నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులో మొత్తం 100 దరఖాస్తులు వివిధ భూ సమస్యలపై రావడం జరిగిందని తహసిల్దార్ నల్ల వెంకటరెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నల్ల వెంకట రెడ్డి తో పాటు నాయబ్ తహశీల్దార్ శ్రీనివాస్ ,గిర్దావర్లు సత్యనారాయణ , శంకర్ , ఎం పి ఎస్ ఓ, సర్వేయర్ ఇతర రెవిన్యూ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వధించిన మాజీ జడ్పిటిసి

ముత్తారం జూన్ 04(జనంసాక్షి)కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మైదంబండ గ్రామ మాజీ ఎంపిటిసి బండ సమ్మయ్య కుమార్తె మమత-వినీత్ వివాహానికి ముత్తారం మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం బుధవారం రోజున హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు అయన వెంట కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నర్ర మల్లయ్య,యూత్ అధ్యక్షుడు కిరణ్, నాయకులు చెల్కల కాంతయ్య, నేతేట్ల శ్రవణ్, నర్ర రాజేష్, బండ సది, పోషలు, బండ రమేష్ తోపాటు తదితరులు ఉన్నారు

## ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేసిన.. భారతీయ జనతా పార్టీ నాయకులు..



**గంభీరావుపేట జూన్ 4 (జనంసాక్షి):**
కాంగ్రెస్ పార్టీ ఎన్నికలముందు రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని భారతీయ జనత పార్టీ గంభీరావుపేట మండల శాఖ తరపున ఎమ్మార్వో కార్యాలయంలో మండల అధ్యక్షులు కోడె రమేష్ ఆధ్వర్యంలో, వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్న రకం ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ మరియు గత రబీ ఖరీఫ్ మరియు ప్రస్తుత సంవత్సరా ఖరీఫ్ పంటలకు రైతు భరోసా (రైతుబంధు) ఎకరాకు 6000 చొప్పున మూడు గంటలకు గాను 18వేల రూపాయలు బాకీ పడ్డ డబ్బులను వెంటనే చెల్లించాలని అంతే కాకుండా రైతు కూలీలకు 12 వేల రూపాయలను వెంటనే చేతకాకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం క్షమాపణ చెప్పి ప్రభుత్వాన్ని రద్దు చేయాలని భాజపా మండల అధ్యక్షులు కోడె రమేష్ డిమాండ్ చేశారు.
కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు గంట అశోక బిజెపి సీనియర్ నాయకులు నాగరాజు గౌడ్ డాక్టర్ సత్యనారాయణ విగ్నేష్ గౌడ్ మల్లేష్ యాదవ్ ఎల్లెందర్ దేవేందర్ యాదవ్ ప్రశాంత్ రావు నరేష్ స్వామి దేవరాజు మోహన్ నర్సింలు రాజు రామచంద్రం ప్రభాకర్ నవీన్ అంజన్ రావు సంతోష్ శ్రీనివాస్ ఎల్లం రాజిరెడ్డి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సు

ఉద్యాన శాఖ, లోహియా ఎడిబుల్ ఆయిల్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో



**మేడిపల్లి, జూన్ 4 (జనంసాక్షి)**
మండలంలోని పోరుమళ్ళ గ్రామంలో ఉద్యాన శాఖ మరియు లోహియా ఎడిబుల్ ఆయిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగుపైన వ్యాన్ క్యాంపెన్ ప్రోగ్రాం నిర్వహించారు, ఈ సందర్భంగా విస్తీరణ అధికారి అన్వేష్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ పూత, ఖాతా అధికంగా రావాలంటే వాటికి సంబంధించిన యాజమాన్య పద్ధతులు, మెలుకువలు రైతులకు తెలియ చేశారు. ఫ్యాక్టరీ నిర్మాణం కోసం బుగ్గరం మండలం యశ్వంత్రావుపేట గ్రామంలో సెప్టెంబర్ 4 వ తేదీన భూమి పూజ కార్యక్రమం ఉంటుందని తెలిపారు, ఆసక్తి గలా రైతులు దరఖాస్తులు ఇవ్వవలసింది గా తెలిపారు, కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ రమణ, సంజీవ్, ఉదయశ్రీ, పిఎసిసి చైర్మన్ నాగిరెడ్డి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ తౌటి తిరుపతిరెడ్డి, రైతులు బేతి సత్తన్న, ఎల్లేటి తిరుపతి, గుర్రాల శ్రీనివాస్, మజీద్, అనిరెడ్డి రాజారెడ్డి, నల్ల నారాయణ, పలువురు రైతులు పాల్గొన్నారు.

## స్ఫూర్తి పురస్కారానికి మాదిరెడ్డి కావ్యశ్రీ..

**గోదావరిఖని, జనంసాక్షి :**



రామగుండం నగరపాలక సంస్థ పరిధికి చెందిన మాదిరెడ్డి ఇందుమతి- భాస్కర్ రావు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మాది రెడ్డి నాగరాజ్ కుమార్తె మాదిరెడ్డి కావ్యశ్రీ తాత భాస్కర్‌రావు స్ఫూర్తితో వారి ట్రస్ట్ ద్వారా గోదా వరిఖనిలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు.కరోన మహమ్మారి తో ఆమె తండ్రి మృతి చెందారు.ఆయన మరణంతరం చారిటబులు ట్రస్ట్ సేవలు ఆగిపోవద్దనే ఉద్దేశంతో బాధ్యతలు తీసుకొని గోదావరిఖని లో ఉన్నన్ని రోజులు ట్రస్ట్ ద్వారా అనేక సేవలు.. సహాయాలు చేశారు. అనంతరం హైద్రాబాద్‌లో స్థిరపడటంతో అక్కడ మాదిరెడ్డి ఇందుమతి-భాస్కర్ రావు ట్రస్ట్ ద్వారా కుటుంబ సభ్యుల సహకారంతో సేవలు చేయడంతో పాటు తెలిసిన కళారంగంలో ముందుకు సాగుతూ అనేక మందికి శిక్షణ ఇస్తున్న తరుణంలో కావ్యశ్రీ సేవలను గుర్తించి వసుంధర విజ్ఞాన వికాస మండలి సామాజిక, సంస్కృతిక, చైతన్య వేదిక స్ఫూర్తి 32వ వార్షికోత్సవం సందర్భంగా కావ్యశ్రీకి హైద్రాబాద్‌లోని రవీంద్రభారతిలో జూన్ 10వ తేదీన అతిరథ మహారథుల చేతులమీదుగా పురస్కారాన్ని అందుకోబోతున్న సందర్భంగా ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ హార్షం వ్యక్తం చేసారు.


## కుమార్తె జన్మదినం సందర్భంగా రక్తదానం చేయడం అభినందనీయం



**కామారెడ్డి జిల్లా ప్రతినిది జూన్ 4 (జనంసాక్షి)**ా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు కుంభాల లక్ష్మణ్ యాదవ్ అతని కుమార్తె శ్రీ వైష్ణవి 11వ పుట్టినరోజు సందర్భంగా 27 వ సారి రక్తదానం చేయడం అభినందనీయ మని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ రక్తదానం పట్ల ఉన్న అపోహలను విడనాడాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనల ప్రకారం రెండుసార్లు సంవత్సరంలో రక్తదానం చేసే వారికి గుండె జబ్బు, క్యాన్సర్,కొలెస్ట్రాల్ వ్యాధులు వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయని ఇటీవల వెల్లడించిన పరిశీలనలో తెలియజేయడం జరిగిందని అన్నారు.కుటుంబ సభ్యుల జన్మదినాలకు,మహనీయుల జయంతి వర్ధంతి లకు రక్తదానం చేయడానికి ముందుకురావాలని అన్నారు.కుమార్తె జన్మదినం సందర్భంగా రక్తదానం చేసిన రక్తదాత లక్ష్మణ్ యాదవ్ కు అభినందనలు తెలియజేశారు.

## షాది ఖానా మౌలిక వసతుల గురించి వివరించిన ఎండి సాదుల్ పప్పా

**ముస్తాబాద్ జూన్ 4 జనం సాక్షి**
ముస్తాబాద్ మండల కేంద్రంలోని ముస్లిం మైనార్టీల రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ వి కృష్ణ సిబ్బంది ముస్తాబాద్ షాది ఖానా మౌలిక వసతుల గురించి తెలుసుకోవడం జరిగినది ముస్తాబాద్ సదర్ మునఫ్.మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు షాదుల్ పాప. షాది ఖానా కు కావాల్సిన మౌలిక వసతులు నిధులు మంజూరు చేయవలసిందిగా. కోరడం జరిగినది. మండలంలోని ముస్లిం మైనార్టీల సమస్యలను వివరించి అభివృద్ధికి సహకరించాలని ఉర్దూ అకాడమీ డైరెక్టర్ వి కృష్ణ కోరినట్లు ఎండి సాదుల్ పప్పా కోరినట్లు తెలిపారు.



## జూన్ 10 వరకు రెసిడెన్షియల్ పాఠశాలలు విద్యార్థుల కోసం సన్నద్ధం చేయాలి

మీషన్ భగీరథ ఏఈ ద్వారా రెసిడెన్షియల్ పాఠశాలలు, కేజీబీవి లలో త్రాగునీటి నాణ్యత పరీక్షలు నిర్వహించాలని అన్నారు.హాస్టల్స్ లో విద్యార్థులు చేరే ముందు అవసరమైన చర్యలు తీసుకోవాలని, హాస్టల్స్ లో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఒక చెక్ లిస్ట్ తయారు చేసి ప్రతి అంశం పూర్తి అయ్యేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి వినోద్ కుమార్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**ఆసుపత్రి వచ్చే రోగులతో మన ప్రవర్తన మర్యాదగా ఉండాలి**

ఆరోగ్య సమస్యలతో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులు వారి సహాయకులతో మన సిబ్బంది ప్రవర్తన మర్యాదగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మంథని ఆసుపత్రి పని తీరు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మంథని ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణ ఆశించిన స్థాయిలో ఉండటం లేదని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రి వచ్చే రోగులతో సిబ్బంది మర్యాదగా ప్రవర్తించాలని, ప్రజల తో సిబ్బంది చాలా దురుసుగా మాట్లాడుతున్నట్లు సమాచారం అందుతుందని, పని తీరు మార్చుకొని పక్షంలో వేటు వేయడం జరుగుతుందని అన్నారు. ఆసుపత్రి విధులకు డాక్టర్లు సకాలంలో విధులకు హాజరు కావాలని అన్నారు. బయో మెట్రిక్ అటెండెన్స్ విధానం అమలు చేయాలని, రెగ్యులర్ గా వైద్యుల హాజరు వివరాల నివేదికను సమర్పించాలని అన్నారు.మంథని ఆసుపత్రి వచ్చే ఔట్ పేషెంట్ సంఖ్య పెరగాలని అన్నారు. మాతా శిశు ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని, చుట్టు పక్కల ప్రాంతాల ప్రజలో విశ్వాసం కల్పించేలా మనం పని చేయాలని కలెక్టర్ సూచించారు. మంథని పట్టణంలో 26 కోట్లతో చేపట్టిన 50 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలని, ఆసుపత్రి అవసరమైన భూమి వైద్య శాఖకు బదలాయింపు పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు.పెద్దపల్లి పట్టణంలో 100 పడకల ఆసుపత్రి పనులు వర్షా కాలం లోపు ఒక బ్లాక్ పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డి సి హెచ్ ఓ. శ్రీధర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పండుగలను సంతోషంగా జరుపుకోవాలి..

బుధవారం నిర్వహించిన ఈ సమావేశానికి పెద్దపల్లి డీసీపీ పి.కరుణాకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ, ముస్లిం మత పెద్దలతో మాట్లాడి పోలీసులు చేసిన సూచనలు, సలహాలను తప్పకుండా పాటించాలని డీసీపీ కోరారు.గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలో హిందూ,ముస్లిం సోదరులు అన్నదమ్ములవలె కలిసిమెలిసి ముందుకు వెళుతున్నారని తెలిపారు.ఆయా మతస్తుల పండుగ సందర్భాల్లో అందరు కలిసి కుటుంబ సభ్యులుగా పాల్గొంటున్నట్టు సంతోషం వ్యక్తం చేశారు.బక్రీద్ సందర్భంగా పశువుల రవాణాకు అనుమతి లేకుండా.. వెటర్నరీ డాక్టర్ సర్టిఫికెట్ లేకుండా ఆవుల రవాణా చేయకూడదన్నారు. పశువుల కాళేబరాలను, పశువుల వ్యర్థాలను బయట పడేయకుండా మున్సిపాలిటీ వారు ఏర్పాటు చేసే డిస్పోజల్ వాహనాలు, కవర్‌లలో మాత్రమే వేయాలన్నారు. అనుమతి లేకుండా ప్రజలకి ఇబ్బంది కలిగించే విధంగా బహిరంగ ప్రదేశాలలో పశువుల వధ చేసేవారిపై, పశువులను అక్రమంగా రవాణా చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.కొంతమంది యువత బక్రీద్ సందర్భంగా అతి ఉత్సాహంతో సోషల్ మీడియాలో వదంతులు ప్రచారం చేసి అల్లర్లు గొడవలు పాల్పడే విధంగా కార్యకలాపాలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుంద న్నారు. పశువుల అక్రమ రవాణా జరిగే అవకాశం ఉండే ప్రాంతాలలో విస్తృతమైన పెట్రోలింగ్ చేయడం జరుగుతుంది అన్నారు.పశువుల అక్రమ రవాణా జరుగుతుందని కొంతమంది చట్టాన్ని ఎవరు చేతుల్లోకి తీసుకోరాదని, చట్టానికి ఎవరూ అతీతులు కాదని, తమంతట తాముగా వెళ్లి వాహనాలను ఆపడంగాని పరిశీలించడంగాని చేసి అనవసర ఉద్రిక్తతలకు కారణమైన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరిం చారు. ఏదైనా సమాచారం ఉన్నట్లయితే స్థానిక పోలీస్ అధికారులకు లేదా డయల్ - 100కు ఫోన్ చేసి తెలియజేయాలని కోరారు.మత ఘర్షణల కలిగేలాగా సమస్యలు సృష్టించే వారిపై ప్రత్యేక నిఘా,సోషల్ మీడియాలో మతాలను, కులాలను, ఒకరినొకరు కించ పరుస్తూగాని, లేనిపోని అబద్ధపు పుకార్లను సృష్టించి ఎవరైనా సోషల్ మీడియా లో పోస్టులు పెడితే వారిపై సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ నిఘా ఉంటుంది. సామాజిక మాధ్యమంల్లో వచ్చే వదంతులను నమ్మవద్దని వాటిని ముందుగా ఎటువంటి సమాచారం తెలిసినా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలి సూచించారు.పండుగను సంతోషంగా, ప్రశాంతంగా జరుపు కోవాలన్నారు.ఈ సమావేశంలో గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, గోదావరిఖని వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి, గోదావరిఖని టూటౌన్ సీఐ ప్రసాదరావు, రామగుండం సీఐ ప్రవీణ్‌కుమార్, గోదావరిఖని టౌన్ ఎస్‌ఐలు రమేష్, భూమేష్, ఎన్‌టిపిసి ఎస్‌ఐ ఉదయ్‌కిరణ్, రామగుండం ఎస్‌ఐ సంధ్యారాణి, హిందూ, ముస్లిం, క్రిస్టియన్ మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ మంచినీటి సరఫరా కలుషితం కావడం లేదు..



గోదావరిఖని, జనంసాక్షి : ఎల్లంపల్లి నుంచి హైదరాబాద్ మహ నగరానికి సరఫరా చేసే మంచినీటిలో ఎటువంటి కలుషిత పదార్థాలు లేవని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అదనపు కలెక్టర్ డి.వేణు, హెచ్ఎండబ్ల్యూఎస్ సైట్ ఇంజనీర్, సంబంధిత అధికారులతో కలిసి ఎల్లంపల్లి ప్రాజెక్టు పరిసర ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ హైదరాబాద్ నగరానికి సరఫరా చేసే మంచినీటి ముందుగా హెచ్ఎండబ్ల్యూఎస్ సైట్ ఇంజనీర్‌తో కలిసి పరిశీలించి అవసరమైన పరీక్షలు నిర్వహించి, హైదరాబాద్ కు పంపే మంచినీటిలో ఎటువంటి కలుషిత పదార్థాలు కల్వడంలేదని సైట్ ఇంజనీర్ రిపోర్ట్ ఇచ్చారని, శుభ్రమైన మంచినీటి సరఫరా హైదరాబాద్ నగరానికి ఎల్లంపల్లి నుంచి సరఫరా చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.నీటిపారుదల శాఖకు సంబంధించి సుమారు 70 ఎకరాల అసైన్డ్ భూమి కబ్జాకు గురైనట్లు, ఇక్కడ ఎటువంటి అనుమతులు లేకుండా చేపల చెరువు (ఫిష్‌పాండ్) వేసినట్లు గమనించామని, ప్రభుత్వ భూముల కబ్జా చేసి చేపల చెరువు వేసిన వారిపై పోలీస్ కేస్ నమోదు చేశామని, 70 ఎకరాల ప్రభుత్వ భూమిని మళ్ళీ స్వాధీనం చేసుకోవాల్సిందిగా ఈఈ నీటి పారుదల శాఖ అధికారికి ఆదేశాలం జారీ చేశామని అదనపు కలెక్టర్ తెలిపారు.

ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి మోటార్ల ద్వారా నీటి లిఫ్ట్ చేసి చేపల చెరువులో కలుపుతున్నారని, మోటార్లకు విద్యుత్ సరఫరా నిలిపివేయాలని మత్స్య శాఖ అధికారులు ఎన్.పి.డి.సి.ఎల్.కు సమాచారం అందించారని, అక్రమంగా జరుగుతున్న నీటి ఎత్తిపోతల వ్యవస్థ పూర్తి స్థాయిలో తొలగించేందుకు నీటి పారుదల శాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, అంతర్గాం తహసిల్దార్, మత్స్య శాఖ సహాయ సంచాలకులు, ఈఈ నీటిపారుదలశాఖ, రామగుండం, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీపీసీ-రామగుండంలో ముగిసిన బాలికా సాధికారత మిషన్-2025..




ఎన్టీపీసీ-రామగుండం గర్వంగా గుర్తించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెద్దపల్లి కలెక్టర్ అండ్ జిల్లా మేజిస్ట్రేట్,కోయ శ్రీహర్ష,గౌరవ అతిథి, రామగుండం ఆర్ఈడీ తెలంగాణ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్‌కుమార్ సమంత, దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు రాఖీ సమంత, సెంట్రల్ ఎన్‌బీసీ సభ్యులు బాబర్‌సలీంపాషా, ఇతర ప్రముఖులు దీపం వెలిగించి ఆర్ట్ ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవంతో ప్రారంభమైంది.ఈ కార్యక్రమంలో బాలికా సాధికారత మిషన్ సారాంశాన్ని సంగ్రహించే ప్రత్యేకంగా రూపొందించిన మ్యూజిక్ వీడియోను ప్రారంభించారు.వర్క్‌షాప్ అంతటా చేపట్టిన విస్తృతశ్రేణి కార్యకలాపాలను ఇది అందంగా ప్రదర్శించింది.యువతుల జీవితాల్లో విశ్వాసం, దృష్టి, ఉద్దేశ్యాన్ని ఎలా పెంపొందిస్తుందో హైలైట్ చేసింది.ఈ సందర్భానికి ఉత్సాహాన్ని ఇస్తూ, జెమ్ పాల్గొనేవారు ఉత్సాహభరితమైన నృత్య ప్రదర్శనలు, కరాటే ప్రదర్శనలు, యోగా ప్రదర్శనలు, ప్రసంగాలు, బేటీ బచావో, బేటీ పడావో శక్తివంతమైన సందేశం చుట్టూ కేంద్రీకృతమై..ఆలోచింపజేసే స్కిట్‌తో కూడిన సాంస్కృతిక కార్యక్రమాన్ని ప్రదర్శించారు.వారి ప్రదర్శనలు మొత్తం కార్యక్రమానికి నిజంగా ఆకర్షణ.. ప్రేరణను జోడించాయి. దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు రాఖీ సమంత బాలికలను ప్రోత్సహిస్తూ వారి తల్లిదండ్రులను వారి వెనుక దృఢంగా నిలబడాలని కోరుతూ స్ఫూర్తిదాయకమైన సందేశంతో సభలో ప్రసంగించారు. ఈ యువతులు అపారమైన సామర్థ్యాన్ని కలిగి ఉన్నారని..సరైన మద్దతుతో భవిష్యత్ నాయకులు, వైద్యులు, ఐఏఎస్ అధికారులు, ఉపాధ్యాయులు, సంభాషణకర్తలుగా మారగలరని ఆమె నొక్కి చెప్పారు.తన ముఖ్య ప్రసంగంలో, ప్రాజెక్ట్ హెడ్ (జెమ్ రామగుండం అండ్ తెలంగాణ) చందన్ కుమార్ సమంత, 28 రోజుల రెసిడెన్షియల్ వర్క్‌షాప్‌లో పాల్గొన్న 120 మంది బాలికలలో కనిపించిన పురోగతి.. పరివర్తన పట్ల తీవ్ర గర్వాన్ని వ్యక్తం చేశారు. మిషన్ విజయం వెనుక ఉన్న సమిష్టి కృషిని గుర్తిస్తూ, శ్రీ సమంత లేడీస్ క్లబ్, కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు, వాలంటీర్లు..సహాయక సిబ్బంది అచంచలమైన అంకితభావాన్ని ప్రశంసించారు.'మీ కరుణ, మార్గదర్శ కత్వం ఈ యువ మనస్సులపై నమ్మకం నిజంగా మార్పు తెచ్చాయి' అని ఆయన పేర్కొన్నారు. పెద్దపల్లిలోని కలెక్టర్ అండ్ జిల్లా మేజిస్ట్రేట్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ఎన్టీపీసీ ప్రశంసనీయమైన చొరవ-గర్ల్ ఎంపవర్‌మెంట్ మిషన్ (జెమ్) వర్క్‌షాప్-2025ను ప్రశంసించారు.వివిధ ప్రభావవంతమైన కార్యక్రమాల ద్వారా సమాజ సమగ్ర అభ్యున్నతికి సంస్థ చేస్తున్న నిరంతర ప్రయత్నాలను కూడా ఆయన ప్రశంసించారు. యువతులు పాల్గొనేవారిని ఉద్దేశించి ఆయన ఇలా వ్యాఖ్యానించారు. 'ఈ 28 రోజుల్లో మీలో నేను చూస్తున్న పరివర్తన గొప్పది.మీ కళ్ళలోని ఆత్మవిశ్వాసం..మీరు వేదికపై మిమ్మల్ని మీరు మోసే విధానం ఈ వర్క్‌షాప్ సమయంలో అందించిన విలువైన అభ్యాసాలను ప్రతిబింబిస్తాయన్నారు.కానీ గుర్తుంచుకోండి..ఇది ప్రారంభం మాత్రమే..ముందుకు వెళ్ళే మార్గం చాలా పొడవుగా ఉంది- అంకితభావంతో ఉండండి, కష్టపడి పనిచేస్తూ ఉండండి..విజయం ఖచ్చితంగా అనుసరిస్తుందన్నారు. ముఖ్యఅతిథి.. ఇతర ప్రముఖులు బాలికలందరికీ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.ఈ వర్క్‌షాప్‌లో ఇంగ్లీష్, హిందీ, గణితం, సైన్స్..కంప్యూటర్ అక్షరాస్యత వంటి విద్యా విషయాలపై నిర్మాణాత్మక సెషన్‌లు, అలాగే జీవిత నైపుణ్యాలు, నృత్యం, కరాటే, యోగా..ఆరోగ్య అవగాహనపై దృష్టి సారించిన కార్యకలాపాలు ఉన్నాయి.ప్రత్యేక నిపుణుల నేతృత్వంలోని సెషన్‌లు ఋతు పరిశుభ్రత, పోషకాహారం, వ్యక్తిగత భద్రత, సమయ నిర్వహణ..కెరీర్ అవగాహన వంటి ముఖ్యమైన అంశాలను కవర్ చేశాయి. బాలికల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం..వారి పరిధులను విస్తరించడం సమగ్ర పాఠ్యాంశాలు లక్ష్యంగా పెట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఒక ప్రత్యేకమైన నిబంధన కూడా ఉంది, దీనిలో వర్క్‌షాప్ నుండి 10 మంది అత్యుత్తమ ప్రదర్శనకారులు ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లోని పాఠశాలల్లో నమోదు చేయబడతారు. ఇది నిరంతర మద్దతు..అనుకూలమైన అభ్యాస వాతావరణాన్ని నిర్ధారిస్తుంది.అన్ని విభాగాల జీఎంలు, హెచ్ఓహెచ్ఆర్, హెచ్ఓడీలు, డీఎంఎస్, సీనియర్ సభ్యులు, యూనియన్ అసోసియేషన్ల ప్రతినిధులు, సీఐఎస్ఎఫ్, జెమ్ గర్ల్స్ వారి తల్లిదండ్రులు, రిపోర్టర్లు..అనేక మంది ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.500 మందికి పైగా ఈ కార్యక్రమాన్ని వీక్షించారు.ఈ కార్యక్రమం గర్వం..ప్రేరణతో ముగిసినప్పుడు, బాలికా సాధికారత మిషన్-2025, గృహాలకు మాత్రమే కాకుండా, ఆశలకు శక్తినిచ్చేవాలనే ఎన్టీపీసీ సంకల్పానికి నిదర్శనంగా నిలిచింది.ప్రతి అమ్మాయి ఎదగడానికి అవసరమైన రెక్కలు పొందేలా చూసుకుంటుంది.